WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epapertelugujyothidaily.in
PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 77 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 27 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

విలేకరులు కావలెను
ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు నపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. కలిగినవారు సంప్రంచగలరు
సెల్ : 97009 59506



## విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

- 'విద్యార్థులపై జరిగిన క్రూరమైన దాడికి బాధ్యులెవరు'
- అమిత్ షాకు రాహుల్ గాంధీ లేఖ
- జూలై 20న నిరసనల్లో విద్యార్థులపై జరిగిన పోలీసు చర్యపై కేంద్ర హోంమంత్రికి రాహుల్ గాంధీ లేఖ
- పెల్లెట్ గన్స్ వినియోగానికి అనుమతి ఇచ్చింది ఎవరో వెల్లడించాలని డిమాండ్

## ఉత్తర తెలంగాణ అభివృద్ధికి
# గేమ్‌చేంజర్

- ఆదిలాబాద్ విమానాశ్రయానికి రూ.2వేల కోట్లు మంజూరు
- ఆదిలాబాద్‌లో ప్రతిష్టాత్మక జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటు
- రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు
- ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్న ప్రభుత్వం



హైదరాబాద్
ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ కల సాకారం దిశగా అడుగులు పడుతోంది. ఈ నేపథ్యంలోనే ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి గేమ్‌చేంజర్‌గా నిలుస్తుందని రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వెల్లడించారు. ఈ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు. ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆదిలాబాద్‌లో జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ ఏర్పాటుకు రూ.2,278.14 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం మొత్తం 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్లు వెల్లడించారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, - మిగతా3లో



## నత్తనడకన రేషన్ కార్డుల
# ఈ-కేవైసీ

- అప్రమత్తం కాకుంటే ఇబ్బందే
- 5, 8 ఏళ్ల పిల్లలకు ఈ-కేవైసీ మినహాయింపు
- వేలిముద్రలు లేని వారు బయోమెట్రిక్ వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచన
- ఇతర ప్రాంతాల్లో ఉంటున్న వారు సమీప రేషన్ దుకాణాల్లో పూర్తిచేయాలి

హైదరాబాద్
రేషన్ కార్డుల ఈ-కేవైసీ ప్రక్రియ ముందుకు సాగడం లేదు. ప్రతి యూనిట్ లబ్ధిదారుడు తప్పనిసరిగా ఈ-కేవైసీ చేయించుకోవాలని అధికారులు చెబుతున్నా, కొందరు స్పందించడం లేదు. ఈనెల చివరి వరకు గడువు ఉందని అధికారులు చెబుతున్నారు. అయితే గత వారానికి, ప్రస్తుత పరిస్థితిలో పెద్దగా మార్పు లేదని తెలుస్తోంది. ఐదేళ్ల వయసున్న - మిగతా3లో



## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి

- విజయ్ దివస్ వేళ ప్రధాని మోదీ నివాళి
- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా అమర జవాన్లకు రాష్ట్రపతి, ప్రధాని మోదీ ఘన నివాళి
- అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో సైనికులు చూపిన పరాక్రమం దేశానికి గర్వకారణమని వ్యాఖ్య

## భారత రైల్వేలో కొత్త శకం

- విజయవంతంగా పరుగులు పెట్టిన హైడ్రోజన్ రైలు
- దేశంలో తొలి హైడ్రోజన్ రైలు ట్రయల్ రన్ విజయవంతం
- 1,200 కిలోమీటర్లు ప్రయాణించి 3,200 లీటర్ల డీజిల్ ఆదా
- పొగకు బదులుగా నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేసే టెక్నాలజీ
- ఇది పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానమని, మేధో హక్కులు భారత్‌వేనని ప్రకటన
- త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ ప్రయోగాత్మక పరుగులు




## ఎక్స్‌ప్రెస్‌లుగా ఆర్డినరీ బస్సులు



- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు
- పల్లెవెలుగు బస్సులు ఎక్స్‌ప్రెస్‌లుగా
- అవసరం, డిమాండ్ పేరు చెబుతున్నఆర్టీసీ అధికారులు
- ఆర్డినరీ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణం వల్ల ఆలస్యంగా గమ్యస్థానాలకు

హైదరాబాద్
ఆర్టీసీ అధికారులు పల్లెవెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చేస్తున్నారు. ఆర్డినరీ బస్సులకు ఎక్స్‌ప్రెస్ బోర్డులు పెడుతున్నారు. అవసరం, డిమాండ్ పేరుతో ప్రయాణికులను ఏమార్చుతున్నారు. దీంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు - మిగతా3లో



## పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

- కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ద్రాస్‌లో అమర జవాన్లకు రక్షణ మంత్రి నివాళి
- భారత్ సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు కఠిన ప్రతిస్పందన ఉంటుందని హెచ్చరిక
- కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదు
- భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టం

## ఫారాలు తిరిగిస్తేనే
# ఓటు

- 'సర్' ఎన్యూమరేషన్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు పోయినట్లే!
- ఎన్యూమరేషన్ పత్రాల సేకరణకు బీఎల్‌వోల అవస్థలు
- జోరందుకున్న సర్ డిజిటలైజేషన్ ప్రక్రియ
- ఎన్యూమరేషన్ పత్రాల సేకరణకు ఒక్కో ఇంటికి మూడుసార్లు వెళుతున్న బీఎల్‌వోలు



హైదరాబాద్
రాష్ట్రవ్యాప్తంగా ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) డిజిటలైజేషన్ ప్రక్రియ జరుగుతోంది. ఇంటింటికి పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్‌వోలు అవస్థలు పడుతున్నారు. బూత్‌ల వారీగా ఉన్న ఓటర్లు, ఫామ్‌లను లెక్కల్లోకి తీసుకుని అన్నింటిని డిజిటలైజ్ చేయాల్సి ఉండగా, కొన్నిచోట్ల ఓటర్ల నుంచి స్పందన కరవైంది. ఆగస్టు 3తో గడువు తేదీ ముగిస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. రాష్ట్రంలో పలుచోట్ల బూత్‌ల వారీగా పార్టీల ప్రతినిధుల సహకారంతో బీఎల్‌వో (బూత్ లెవల్ అధికారులు) ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో ఎంటర్ చేయాల్సి ఉంటుంది. అయితే కొంతమంది ఓటర్లు - మిగతా3లో

## 114 రఫేల్ యుద్ధ విమానాల డీల్

- ఫ్రాన్స్ నుంచి క్లారిటీ వచ్చేది అప్పుడే!
- 114 రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదన పంపిన భారత్
- ఆగస్ట్ నెల మధ్య నాటికి అధికారిక సమాధానం ఇవ్వనున్న ఫ్రాన్స్
- 94 రఫేల్ ఫైటర్ జెట్లు భారత్‌లోనే తయారయ్యే అవకాశం



# సాటి మనిషికి ఇవ్వగలిగే విలువైన బహుమానం రక్తదానం....







**నువ్వు దానం చేసే రక్తం జీవన్మరణ సమస్యకు పరిష్కారం చూపుతుంది..**

**కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం...**

**తెలుగు జ్యోతి న్యూస్ ఆమదాలవలస నియోజకవర్గం**

ఆదివారం పట్టణంలోని పూజారిపేట లోని ఎస్ఎస్ఎన్ కళ్యాణ మండపంలో కృత్విక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ వినోద్ కిడ్స్ హాస్పిటల్ వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంలో 110 మంది యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో రక్తం ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ నిరంతరం స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. రక్తదానం వల్ల దాత ఆరోగ్యానికి ఎలాంటి హాని ఉండదని సమాజానికి అమూల్యమైన సేవ చేసిన సంతృప్తి లభిస్తుందని తెలిపారు. అనంతరం కృత్విక్ ఫౌండేషన్ చైర్మన్ చిగురుపల్లి వెంకటేష్ (చిన్ను ) మాట్లాడుతూ సమాజంలో రక్త కొరతను నివారించేందుకు ఇలాంటి శిబిరాలను ప్రతి యేటా నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు రక్తదాతలను అభినందించి వారి సేవాబావాన్ని కొనియాడుతూ వారికి ప్రశంసాపత్రాలు మెమెంటో లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ పేడాడ శ్రీనివాసరావు డాక్టర్ పి. తాతయ్యలు డాక్టర్ చాపర సుధాకర్ రెడ్ క్రాస్ చైతన్య, సత్యం, కృత్విక్ ఫౌండేషన్ ఫౌండర్..చిగురుపల్లి నవ్య , దీప,బమ్మిడి.రాము,యస్వంత్,వసంత్,పింజి,శేఖర్ తదితర యువకులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును పరిరక్షించుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత.. వి. జగదీశ్వర్ గౌడ్





**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 26:**


"ఓటు హక్కు ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని తమ ఓటును పరిరక్షించుకోవాలి" అని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి. జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని ఎంఏ నగర్, స్టాలిన్ నగర్, ప్రశాంత్ నగర్ బస్తీలలో బీఎల్ఓలు, బీఎల్ఏలు, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త, ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా ధృవీకరించుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో నమోదు కావడానికి సహకరించాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఓటు కీలకమని పేర్కొన్నారు. ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా ప్రజాస్వామ్య వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దొర్నాల రవికుమార్ గౌడ్, మన్నేపల్లి సాంబశివరావు, యలమంచి ఉదయ్ కిరణ్, నడి మింటి కృష్ణ, రాచ మల్ల భాస్కర్ గౌడ్, రవీందర్ రెడ్డి, కె. రాంబాబు, సి. సురేష్, నవీన్ నేత, శ్రీకాంత్ రాయికోటి, రాజారెడ్డి, బి. శ్రీకాంత్, సత్యరాజ్, రాఘవేంద్ర, నరసింహ, మల్లేష్, పాండు, ప్రశాంత్, భరత్, వాసు, హీరా వర్ధన్, ఓంకార్ , జి హెచ్ ఎం సి సూపర్వైజర్ రమేష్ కుమార్, పుష్ప, కావేరి, సుజాత, పావని, అనిత, తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో కూచిపూడి నృత్య వైభవం

**లండన్‌కు చెందిన బాల కళాకారుడు వైష్ణవ్ దాచవరం ఆకట్టుకున్న ప్రదర్శన**

**సాంప్రదాయ నృత్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసిన సత్యా నందిని, రమ్య సాహితి బృందం**

**తెలుగుజ్యోతి మాదాపూర్, జూలై 26:**







శిల్పారామం మాదాపూర్‌లో వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు కళాభిమానులను అలరించాయి. ఈ సందర్భంగా లండన్ నుంచి విచ్చేసిన కూచిపూడి నాట్య కళాకారుడు మాస్టర్ వైష్ణవ్ దాచవరం తన అద్భుత నృత్య ప్రదర్శనతో ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్నారు. ఆయన "దేవా దేవం భజే", "ఆడెనమ్మా హరుడు", "ఆంజనేయ అనీలజ హనుమంత" వంటి ఆధ్యాత్మిక నృత్య అంశాలను భావప్రకటనతో ప్రదర్శించి విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం కుమారి సత్యా నందిని, కుమారి రమ్య సాహితి ఆధ్వర్యంలోని కూచిపూడి నృత్య బృందం సాంప్రదాయ నృత్యాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది. ఈ బృందం "గజవదాన బెదువే", "వెడెలెరా వయ్యారాలు", "కొలువైతి వరంగశాయి", "నారాయణీయం", "క్షీరసాగరాశయన", "మండూక శబ్దం", "కేశవ నారాయణ", "ముద్దుగారే యశోద" వంటి ప్రసిద్ధ నృత్య రూపకాలను అద్భుతంగా ప్రదర్శించి సభికుల నుంచి ఘన చప్పట్లు అందుకుంది. ఈ కార్యక్రమంలో సత్యా నందిని, రమ్య సాహితి, లావణ్య, కావ్య, అస్సికా, ఆరోహి, కృతిక తదితర కళాకారిణులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. శిల్పారామంలో నిర్వహిస్తున్న వారాంతపు సాంస్కృతిక కార్యక్రమాలు భారతీయ సాంప్రదాయ కళలకు ప్రోత్సాహం అందిస్తూ కళాభిమానులను విశేషంగా ఆకర్షిస్తున్నాయి.

## విద్యా వ్యవస్థ పునర్నిర్మాణానికి ఇది తొలి అడుగు.

**మారమోని శ్రీశైలం యాదవ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ.**

**జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు.**

**తెలుగుజ్యోతి, జూబ్లీహిల్స్ జులై 26 :**



–కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం దేశ విద్యా వ్యవస్థలో జవాబుదారీతనం, పారదర్శకత నెలకొల్పే దిశగా ఒక కీలక పరిణామమని ట్రూ హెల్పింగ్ హాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, జూబ్లీహిల్స్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మారమోని శ్రీశైలం యాదవ్ పేర్కొన్నారు. నీట్ ప్రశ్నపత్రాల లీకేజీ, విద్యా వ్యవస్థలో చోటుచేసుకున్న అవకతవకలు, లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసిన ఘటనలపై దేశవ్యాప్తంగా విద్యార్థులు, యువత చేపట్టిన నిరంతర ఉద్యమానికి ఈ పరిణామం ఒక విజయంగా నిలిచిందని ఆయన అన్నారు. విద్యార్థుల ఐక్యత, పట్టుదల, ప్రజాస్వామ్యబద్ధమైన పోరాటం ముందు కేంద్ర ప్రభుత్వం స్పందించాల్సి రావడం ప్రజాస్వామ్య విజయానికి నిదర్శనమని పేర్కొన్నారు. దేశ భవిష్యత్తును నిర్మించేది విద్యా వ్యవస్థ. అలాంటి పవిత్రమైన వ్యవస్థలో ప్రశ్నపత్రాల లీకేజీలు, అవినీతి, నిర్లక్ష్యం వంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమగ్ర చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల కష్టాన్ని, తల్లిదండ్రుల ఆశలను దెబ్బతీసే ప్రతి అక్రమానికి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉద్యమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి, యువతకు ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అన్యాయానికి వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి దేశానికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. వారి పోరాట స్ఫూర్తి దేశ ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూర్చిందన్నారు. ఇకపై దేశంలో కానీ, రాష్ట్రాల్లో కానీ ఏ పరీక్షకు సంబంధించిన పేపర్ లీకేజీ జరిగినా సంబంధిత అధికారులపై, బాధ్యత వహించే మంత్రులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాలను కోరారు. బాధ్యులపై వేగవంతమైన విచారణ జరిపి, చట్టప్రకారం కఠిన శిక్షలు విధించే విధానాన్ని అమలు చేయాలని సూచించారు. అలాగే దేశవ్యాప్తంగా నిర్వహించే పోటీ పరీక్షల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి, ప్రశ్నపత్రాల భద్రతను మరింత బలోపేతం చేయాలని, స్వతంత్ర పర్యవేక్షణ వ్యవస్థను ఏర్పాటు చేసి పూర్తిస్థాయి పారదర్శకతతో పరీక్షలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల ప్రతిభకు మాత్రమే ప్రాధాన్యత లభించేలా, అవినీతి మరియు అక్రమాలకు పూర్తిగా తావులేని విద్యా వ్యవస్థను నిర్మించడమే నిజమైన సంస్కరణల లక్ష్యమని ఆయన అన్నారు. దేశ యువతకు న్యాయం జరిగేలా ప్రభుత్వం మరిన్ని సంస్కరణలు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఏడుపాయల శ్రీ వన దుర్గా భవాని అమ్మ వారిని దర్శించుకున్న డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి, మిత్రబృందం..





**తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జులై 26:**

ఆదివారం రోజు మురళి క్రిష్ణ , శ్రీనివాసరావు ల ఆహ్వానం మేరకు, మెదక్ జిల్లా,పాపన్నపేట మండలం, నాగసాన్ పల్లి గ్రామ సమీపంలో ఏడుపాయల శ్రీ వాన దుర్గా భవాని అమ్మవారి దర్శనం మరియు అర్చన ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి ఎస్ ఆర్ కె ప్రసాద్ రమాదేవి దంపతులు, మరియు వారి స్నేహితులు, సన్నిహితులు, కుటుంబ సభ్యులు ఈ సందర్భంగా ఏడుపాయల శ్రీ వన దుర్గా భవాని అమ్మవారి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం, ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీ వన దుర్గా భవాని అమ్మవారి ఆశీస్సులు ఉండాలని వేద ఆశీర్వాదం అందించారు. అనంతరం మురళి కృష్ణ, శ్రీనివాసరావు లు ఏర్పాటు చేసిన విందు కార్యక్రమంలో అందరు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ స్నేహితులు భాషా, వంకినేని రవి, శ్రీ రాంబాబు, ఏమ్ ఆర్ కె చౌదరి, వినోద్ చౌదరి, శ్రీ శేఖర్ నాయుడు,బొజ్జ రవి , శ్రీ ప్రసాద్, తులసి, శ్రీకాంత్, రావిళ్ల శ్రీను, అబ్బూరి పెదబాబు, వీరేంద్ర, రాజేష్, కమలాకర్ రెడ్డి, యశ్వంత్ , బాలు, నానారావు, సురేష్, రాజ, మురళి, గిరి , దోనేపూడి మంజుల, పద్మశ్రీ, మాధురి, శ్రీమతి జ్యోతి,కుమారి సాత్విక,తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ మాట్లాడుతూ ఏడుపాయల శ్రీ వన దుర్గా భవాని అమ్మవారి దర్శనం, ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, అలాగే పూజ అనంతరం చక్కటి భోజనం వసతులు ఏర్పాటు చేసిన మురళి కృష్ణ కి, శ్రీనివాసరావు కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలుగు జ్యోతి
అనుక్షణం జనం కోసం జాతీయ దినపత్రిక



# మూడు దశాబ్దాల తర్వాత గురు-శిష్యుల అపూర్వ కలయిక.

ఘనంగా శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం.
పూల జల్లులు కురిపిస్తూ ఉపాధ్యాయులను వేదికపైకి తీసుకెళ్లిన నాటి విద్యార్థులు.

శంకర్ పల్లి /జులై 26

గురువు చూపిన బాటే జీవితానికి వెలుగుబాట అని, విద్యార్థుల విజయంలో ఉపాధ్యాయుల పాత్ర చిరస్మరణీయమని శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. శంకర్‌పల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 1995-96 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సుమారు మూడు దశాబ్దాల అనంతరం ఆదివారం ఒకే వేదికపై కలుసుకుని భావోద్వేగభరితంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులు నాగభూషణం, అలీ అదిల్ ఖాన్, అనసూయ దేవి, యాదయ్య, సత్యనారాయణ, నారాయణ, భాస్కర్, ఆఫీస్ సబ్ ఆర్డినేట్ చాంద్ సుల్తాన్‌లను పూల వర్షం కురిపిస్తూ ఘనంగా వేదికపైకి ఆహ్వానించి శాలువాలు, జ్ఞాపికలతో సన్మానించారు. కార్యక్రమానికి అమెరికాలో ఉన్న అప్పటి ఉపాధ్యాయులు రామాంజనేయులు ఆన్‌లైన్ ద్వారా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు. సుమారు వంద మంది పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై చేరి పాఠశాల రోజులలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. మూడు దశాబ్దాల కాలంలో జీవితంలో సాధించిన విజయాలు, ఎదురైన అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకుంటూ ఆత్మీయంగా గడిపారు. కార్యక్రమాన్ని పాఠశాల పూర్వ విద్యార్థి, జిల్లా జర్నలిస్టు యూనియన్ అధ్యక్షులు ఎండీ సలీమ్ పాషా సమర్థవంతంగా నిర్వహించారు. తన వ్యాఖ్యానంతో నాటి పాఠశాల వాతావరణాన్ని మరోసారి గుర్తు చేస్తూ గురు-శిష్య బంధం గొప్పతనాన్ని వివరించారు.





ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నాగభూషణం, అలీ అదిల్ ఖాన్, అనసూయ దేవి లు మాట్లాడుతూ "మూడు దశాబ్దాల తర్వాత తమ విద్యార్థులను మళ్లీ చూడటం జీవితంలో మరచిపోలేని అనుభూతి అని అన్నారు. గురువుకు నిజమైన సంపద తన విద్యార్థుల విజయమే అన్నారు. ఈ రోజు మా ముందున్న ప్రతి విద్యార్థి సమాజంలో మంచి స్థాయికి చేరుకోవడం మాకు ఎంతో గర్వకారణమని, ఇలాంటి సమ్మేళనాలు కేవలం జ్ఞాపకాలను మాత్రమే కాదని, మనసులను కూడా కలుపుతాయని, ఆయుష్షు ను పెంచుతాయాన్నారు.. గురువులను గుర్తు పెట్టుకుని ఇంత ఘనంగా సన్మానించడం ఎప్పటికి గుర్తుండి పోతుందని,ప్రతి విద్యార్థికి ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ఇలాంటి ఆప్యాయత, ఆత్మీయత మన ఆయుష్షును కూడా పెంచుతుందని, పాత జ్ఞాపకాలుబంగారు ఘని లాంటివి అని అన్నారు. గురు-శిష్య బంధం ఎప్పటికీ చెదరని అనుబంధం" అని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు నారాయణ, యాదయ్య,సత్యనారాయణ, భాస్కర్ లు మాట్లాడుతూ 1995-96 బ్యాచ్ విద్యార్థులు చదువుకున్న పాఠశాల ఆవరణలో శాశ్వత వేదిక (స్టేజి) నిర్మించి పాఠశాలకు అందించడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థుల సామాజిక సేవను కొనియాడారు. విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి చేయూతనివ్వడం ఇతర బ్యాచ్‌లకు కూడా స్ఫూర్తిదాయకమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కేవలం ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులకే సాధ్యపాడుతాయాన్నారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, "మనకు అక్షరాభ్యాసం నేర్పి, జీవితానికి దిశానిర్దేశం చేసిన గురువులను సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. నేడు మేము ఏ స్థాయిలో ఉన్నామన్నా దానికి పునాది వేసింది మా పాఠశాల, మా గురువులేనని" పేర్కొన్నారు.

కార్యక్రమం ప్రారంభానికి ముందు గత మూడు దశాబ్దాల కాలంలో మరణించిన ఉపాధ్యాయులు, సహచర విద్యార్థుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాల మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రతి పూర్వ విద్యార్థి తనను తాను పరిచయం చేసుకుంటూ నాటి పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాఠశాల రోజులలో జరిగిన సరదా సంఘటనలు, ఉపాధ్యాయుల బోధన, స్నేహబంధాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చివరగా అందరూ మరోసారి ఇలాంటి సమ్మేళనాలు నిర్వహిస్తూ గురు-శిష్య బంధాన్ని మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు. ఆత్మీయ వాతావరణంలో, పూర్వ విద్యార్థి వినోద్ కుమార్ వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

# బసవతారకంలో అన్నార్తుల చెంతకు చేయూత





హైదరాబాద్ జులై.26 (తెలుగు జ్యోతి ప్రతినిధి)

క్యాన్సర్ తో పోరాడుతున్నరోగులకువారిసహాయకులకు అండగా నిలిచేందుకు చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం మధ్యాహ్నం బంజారా హిల్స్ కాలనీలోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు....సుదూర ప్రాంతాల నుండి వైద్యం కోసం వచ్చే పేద రోగులకు వారి కుటుంబ సభ్యులకు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా చేయూత వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. దాదాపు 200 మందికి పైగా రోగుల సహాయకులు పేదలు ఈ అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. రుచి సుచి తో కూడిన వంటకాలను సొసైటీ ప్రతినిధులు స్వయంగా వడ్డించారు. బాధల్లో ఉన్న వారికి కొండంత అండఈ సందర్భంగా జాతీయ ఉత్తమ యువజన అవార్థి, చేయూత వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు కే సుధారాణి మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీదిబ్రతుకుదేశా నిదిఅన్నకాళోజి నారాయణరావు మాటలకు స్వామి వివేకానంద ఆశయాలకు స్ఫూర్తి చెంది సమాజ సేవను ఎంచుకొని చేయూత వెల్ఫేర్ సొసైటీ ద్వారా నిజంగా అవసరంలో ఉన్నవారికి తగిన సహాయం చేయాలని ఆశయంతో ఈ స్వచ్ఛంద సంస్థ స్థాపించి కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాల్లో కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సందర్భంలోనే క్యాన్సర్ చికిత్స కోసం వచ్చేవారు మానసిక ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటారు అలాంటి వారి కోసం భోజన సౌకర్యం కల్పించి ఆకలి తీర్చడం ద్వారా మానసిక ప్రశాంతతను ఇవ్వడమే మా చేయూత సొసైటీ యొక్క ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు రోగులకి సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడం తో సమానమని అన్నారు తమకు కడుపునిండా భోజనం పెట్టి ఆదరించినందుకు రోగుల బంధువులు చేయూత వెల్ఫేర్ సొసైటీ కి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ కార్యక్రమం ఇంత విజయవంతం కావడానికి నాకు సహకరించిన నా కుటుంబ సభ్యులకి సన్నిహితులకి కృతజ్ఞతలు తెలుపుతూ ఇక ప్రతి నెలలో ఏదో ఒక రోజు ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించడానికి సంకల్పించుకున్నామని ఎవరైనా దాతలు సహకరిస్తే ఇంకా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం నిర్వహించడానికి సంకల్పించుకున్నామని క్యాన్సర్ హాస్పిటల్ తో పాటు గాంధీ హాస్పిటల్ వద్ద కూడా అన్నదాన కార్యక్రమం త్వరలో చేపట్టబోతున్నామని చేయూత అధ్యక్షురాలు. డాక్టర్ కే సుధారాణి తెలిపారు..

## ఏఎస్ రావు నగర్ లో వాక్య సిల్వర్ జువెలర్స్ షోరూం ఘనంగా ప్రారంభం.....





తెలుగు జ్యోతి జులై 26 హైదరాబాద్ :

కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ గారు ఈరోజు మల్కాజ్ గిరి నియోజకవర్గం ఏఎస్ రావు నగర్ లో వాక్య సిల్వర్ షోరూం ను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, షోరూం యజమానులకు నాణ్యమైన సేవలు అందించి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని చెప్పారు.

## కమ్యూనిటీ బిల్డర్స్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న డాక్టర్ బ్రహ్మాజీ చౌదరి





మల్లాపూర్ గ్రామ
మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు



శుభాకాంక్షలు తెలిపిన మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు

తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 26

నిర్మాణ రంగంలో విశిష్ట సేవలు అందిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేస్తున్న కాకతీయ బిల్డర్స్ అధినేత డాక్టర్ బ్రహ్మాజీ చౌదరికి ప్రతిష్ఠాత్మక "కమ్యూనిటీ బిల్డర్స్ ఆఫ్ ది ఇయర్" అవార్డు లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఆదివారం నిర్వహించిన వైభవమైన కార్యక్రమంలో ప్రముఖుల సమక్షంలో డాక్టర్ బ్రహ్మాజీ చౌదరికి ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మాజీ సర్పంచ్ చిర్ర సాయిలు డాక్టర్ బ్రహ్మాజీ చౌదరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నిర్మాణ రంగంలో నాణ్యతకు, విశ్వసనీయతకు ప్రతీకగా నిలుస్తూ సమాజ సేవలోనూ తనదైన ముద్ర వేసిన డాక్టర్ బ్రహ్మాజీ చౌదరికి ఈ అవార్డు దక్కడం ఎంతో గర్వకారణమని పేర్కొన్నారు. వ్యాపార విజయాలతో పాటు సామాజిక బాధ్యతను కూడా సమానంగా నిర్వర్తిస్తున్న డాక్టర్ బ్రహ్మాజీ చౌదరి మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు. యువ పారిశ్రామికవేత్తలకు ఆయన ఆదర్శంగా నిలుస్తున్నారని, సేవా కార్యక్రమాల ద్వారా సమాజానికి అందిస్తున్న సహకారం అభినందనీయమని చిర్ర సాయిలు అన్నారు. డాక్టర్ బ్రహ్మాజీ చౌదరి సాధించిన ఈ గౌరవం నిర్మాణ రంగానికే కాకుండా తెలంగాణకు కూడా గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజల ఆదరణతో పాటు పరిశ్రమలో మరింత ఉన్నత స్థానాన్ని సంపాదించాలని ఆకాంక్షిస్తూ మరోసారి అభినందనలు తెలిపారు.

# అనుమతులకు మించి అదనపు అంతస్తులు.. చర్యలు శూన్యం..

శేరిలింగంపల్లిలో అక్రమ నిర్మాణాలపై అధికారుల నిర్లక్ష్యం?
మౌలిక వసతులపై తీవ్ర ప్రభావం.. ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని డిమాండ్

తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 26:

శేరిలింగంపల్లి సర్కిల్-49 పరిధిలో అనుమతులకు మించి అదనపు అంతస్తులతో భవన నిర్మాణాలు విస్తృతంగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని వారు విమర్శిస్తున్నారు.

రాఘవేంద్ర కాలనీ, రాజరాజేశ్వరి కాలనీ, శ్రీరామ్‌నగర్ ఏ, బీ, సీ బ్లాక్‌లు, గచ్చిబౌలి, అంజయ్యనగర్, రోలింగ్ హిల్స్ తదితర ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపించారు. అక్రమ నిర్మాణాలకు కొందరు ప్రజాప్రతినిధుల అండదండలు ఉన్నాయనే భావనతోనే నిర్మాణదారులు నిర్భయంగా వ్యవహరిస్తున్నారని వారు పేర్కొన్నారు. ఫిర్యాదులు చేసినప్పటికీ స్పందన లేకపోవడం పట్ల ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన భవనాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. దఅధిక సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరగడం వల్ల కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా వంటి మౌలిక వసతులపై తీవ్ర ఒత్తిడి పెరుగుతోందని స్థానికులు తెలిపారు. నిర్మాణ సామగ్రిని తరలించే భారీ వాహనాల కారణంగా రహదారులు దెబ్బతింటుండటంతో పాటు ట్రాఫిక్ సమస్యలు కూడా అధికమవుతున్నాయని పేర్కొన్నారు. డ్రైనేజీలు పొంగిపొర్లడం, దుర్వాసనతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్తామని స్థానికులు హెచ్చరించారు.





# భారతీయ కళలతో సమాజాభివృద్ధి

**అంతర్జాతీయ భారతీయ సంగీత నృత్య సదస్సు దిగ్విజయం**
**హైదరాబాద్ జులై 26 (తెలుగు జ్యోతి ప్రతినిధి)**





భారతీయ కళలు సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యాన్ని ఒకే వేదికపై చూపించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సంగీత నృత్య సదస్సును నిర్వహించినట్లు విపంచి సంస్థ అధ్యక్షులు మహీంద్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు త్రిపురనేని తెలిపారు. రెండు రోజుల సదస్సు దిగ్విజయం అయ్యిందని, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు అద్భుత ప్రదర్శనలు, అభినయ ఉపన్యాసాలు చేశారని అభినందించారు. విపంచి సంస్థ 10వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా శిల్పకళా వేదికలో రెండు రోజుల పాటు నిర్వహించిన సదస్సు ఆదివారం ఘనంగా ముగిసింది. జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన పలువురు కళాకారులు పరిశోధకులను సత్కరించారు. ముగింపు సభలో డాక్టర్ రాజారావు త్రిపురనేని మాట్లాడుతూ కళలు మానసిక ఉల్లాసాన్ని, ప్రశాంతతను ఇస్తాయని, కళల పట్ల యువతను ఆకర్షించాలనే అంతర్జాతీయ సదస్సు లక్ష్యం నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. కళలతో సమాజాభివృద్ధి జరుగుతుందని, కళా సంపదను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. తొలుత హైదరాబాద్ కు చెందిన ప్రముఖ భరత నాట్యం గురు డాక్టర్ హరి మంగళంపల్లి తన ఐదుగురు కుమార్తెలు హరిణి, హన్సిక, హంసిక, స్వాంతమయి, విశాఖ లతో కలసి చేసిన భరత నృత్యాంశాలు అలరించాయి. నాట్యగురు నేహా సింగ్ చేసిన నాట్యం ఆకట్టుకుంది. 32 మంది ఆరభి మ్యూజిక్ స్కూల్ విద్యార్థులు కళారత్న డాక్టర్ అశోక్ గుర్జాలే సంగీత దర్శకత్వంలో ప్రదర్శించిన వయోలిన్ సింఫనీ ఈ సదస్సుకు సంపూర్ణతను చేకూర్చింది. చెన్నై కీ బోర్డు కళాకారుడు కలైమామణి డాక్టర్ కె. సత్యనారాయణన్ చేసిన కీ బోర్డు విన్యాస ప్రదర్శన ప్రేక్షకులను కట్టి పడేసింది. సంగీత స్వరాల మహత్తు గురించి ఆయన చేసిన ఉపన్యాసం స్ఫూర్తినిచ్చింది. ముంబయి నుంచి వచ్చిన సీనియర్ కళాకారిణి డాక్టర్ రాజ్యలక్ష్మి సేథ్ కూచిపూడి విలక్షణ అంశాలను ప్రస్తావిస్తూ జతి, శబ్ద పల్లవి, ఆరోహణ, అవరోహణ తదితర అంశాలను వివరిస్తుండగా ఔరంగాబాద్ కు చెందిన తన శిష్యులు బధిర కళాకారిణి లహరి పెద్దింటి, స్వరాళి భూపేష్ నర్తించారు. డాక్టర్ శైలజా దేశాయ్ బృందం కూచిపూడి (ముంబయి), అర్చన మిశ్రా కథక్ (కోల్ కతా), సోనాలి మొహంతి ఒడిస్సి (భువనేశ్వర్) నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మలేషియాకు చెందిన నాట్య గురు గీత గోవర్ధనం హజారే తన శిష్య బృందంతో కలసి ఆంధ్ర నాట్యం అద్భుతంగా ప్రదర్శించి కరతాళధ్వనులు అందుకున్నారు. రెండు రోజుల పాటు వ్యాఖ్యాతగా వ్యవహరించి రక్తి కట్టించిన కళారత్న గాయత్రిరావును ఘనంగా సత్కరించారు. డాక్టర్ రాజారావు త్రిపురనేని, కేంద్ర సంగీత నాటక అకాడమి సభ్యురాలు డాక్టర్ ఎస్. పి. భారతి, లయన్ పద్మావతి, డాక్టర్ శైలజా దేశాయ్ సమన్వయం చేశారు.

# కొమురవెల్లి మల్లన్న పేరుతో కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభం









**ప్రాంతీయ అభివృద్ధికి కీలక మైలురాయి**
**తెలుగుజ్యోతి,కొమురవెల్లి: 26 జూలై :**

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) క్షేత్రంలో నూతనంగా నిర్మించిన రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి , రఘునందన్ రావు లు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొమురవెల్లి క్షేత్రం పేరుతో రైల్వే స్టేషన్ ప్రారంభం కావడం నియోజకవర్గ ప్రజలకు, మల్లన్న భక్తులకు ఆనందదాయకమైన చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు.మనోహరాబాద్ నుంచి కొత్తపల్లి రైల్వే మార్గంలో భాగంగా నిర్మించిన ఈ స్టేషన్ ద్వారా గజ్వేల్, సిద్దిపేట, కొమురవెల్లి, సిరిసిల్ల ప్రాంతాలకు మెరుగైన రైల్వే అనుసంధానం ఏర్పడుతుందని తెలిపారు. భవిష్యత్తులో ఈ మార్గం ప్రాంతీయ అభివృద్ధికి, రవాణా సౌకర్యాల విస్తరణకు కీలకంగా మారుతుందన్నారు.
ఈ ప్రాజెక్టు బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల 50:50 నిధుల భాగస్వామ్యంతో ప్రారంభమైందని, భూసేకరణను వేగంగా పూర్తి చేయడం వల్లే ఇది సాధ్యమైందని తెలిపారు. సికింద్రాబాద్, హైదరాబాద్‌తో పాటు దక్షిణ తెలంగాణ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి కొమురవెల్లి మల్లన్న దర్శనానికి వచ్చే భక్తులకు ఈ స్టేషన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా సంక్రాంతి నుంచి ఉగాది వరకు జరిగే మల్లన్న జాతర సందర్భంగా లక్షలాది మంది భక్తుల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు.

# డీ ప్రేమ్ కుమార్ కు (ఏ ఎస్ ఐ )గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించినారు.








**తెలుగు జ్యోతి న్యూస్ 26 జూలై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం చర్ల గోపులారం గ్రామానికి చెందిన డి ప్రేమ్ కుమార్ కు ఈమధ్య (ఏఎస్ఐ )గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో వారినీ సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేసిన దళిత బహుజన నాయకులు. జి సతీష్, డీ ,విద్యానందం, జి నవీన్, ఎం కిష్టయ్య, జి ప్రదీప్, డి అరుణ్ కుమార్, లు శుభాకాంక్షలు తెలియజేసి సత్కరించారు. వారు మాట్లాడుతూ , డి ప్రేమ్ కుమార్ గత 30 సంవత్సరముల నుంచి పోలీస్ డిపార్ట్మెంట్ లో క్రమశిక్షణతో పని చేస్తూ , విధి నిర్వహణలో భాగంగా శాంతి భద్రతలు కాపాడుతున్నారు. ఈ మధ్యనే ఏఎస్ఐ గా ప్రమోషన్ వచ్చిన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసి సన్మానించినారు. భవిష్యత్తులో ఉన్నత అవకాశాలు రావాలని కోరినారు. ప్రజలకు సేవ చేస్తూ ప్రజల ప్రశంసలు పొందాలన్నారు.

## నర్సప్పగూడ కురుమ సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 26**

నందిగామ మండలం పరిధిలోని నర్సప్పగూడ గ్రామ కురుమ సంఘం నూతన కార్యవర్గాన్ని గ్రామ కుల పెద్దల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘం అధ్యక్షుడిగా కట్న శ్రీనివాస్, గౌరవ అధ్యక్షుడిగా జెల్ల శంకరయ్య, ఉపాధ్యక్షుడిగా జంగిలి సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా గోవిందు యోగేష్, కోశాధికారిగా అల్లి గోపాల్ ఎన్నికయ్యారు.అలాగే కురుమ యూత్ సంఘం అధ్యక్షుడిగా జంగిలి శ్రీశైలం, ఉపాధ్యక్షుడిగా చెట్టుపల్లి శివ, ప్రధాన కార్యదర్శిగా కట్న రమేష్, కోశాధికారిగా బంగారు రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు తమపై విశ్వాసం ఉంచి ఎన్నుకున్న కుల పెద్దలకు, సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధి, సమాజ ఐక్యత, యువత సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ కట్న శేఖర్, జంగిల్ కుమార్, సిటీ కేబుల్ శ్రీశైలం, గోవింద్ శేఖర్, రిపోర్టర్ గోవిందు శ్రీనివాస్, తో పాటు కుల పెద్దలు, సంఘ సభ్యులు, యువకులు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉచిత మెదడు స్క్రీనింగ్ నిర్వహించిన సటోరు ఫౌండేషన్





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 27**

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276 డివిజన్ వాసవి ఎన్క్లేవ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఆదివారం సటోరు ఫౌండేషన్,పంజాగుట్ట, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బ్రెయిన్ హెల్త్ స్క్రీనింగ్ క్యాంప్ నిర్వహించడం జరిగింది ఈ ఉచిత వైద్య శిబిరాన్ని వాసవి ఎంక్లేవ్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మేడా శ్రీనివాసరావు , పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సటోరు ఫౌండేషన్,పంజాగుట్ట వారి ఆధ్వర్యంలో మెదడుకు సంబంధించినటువంటి ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం వాటికి తగిన పరీక్షలు చేసి సలహాలు, సూచనలు ఇచ్చిన డాక్టర్లకు ధన్యవాదాలు తెలిపాడు. ఉచిత వైద్య శిబిరాన్ని ఎంతోమంది వినియోగించుకొని తమ యొక్క సమస్యలను డాక్టర్ల ద్వారా పరీక్షించుకున్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి , రమేష్ గుప్త , రామకృష్ణ , వేణు , సటోరు ఫౌండేషన్,పంజాగుట్ట, హైదరాబాద్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నందిగామ లోని బోనాల వేడుకలకు దేవాలయాల ముస్తాబు గ్రామ సర్పంచ్ కొమ్ము కృష్ణ



**తెలుగు జ్యోతి న్యూస్ షాద్ నగర్ ప్రతినిధి జులై 26**

ఆషాఢ మాసం అమ్మోరు తల్లి బోనాల వేడుకల నేపథ్యంలో నందిగామ మండల కేంద్రంలోని దేవాలయాలను సర్పంచ్ కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముస్తాబు చేస్తున్నారు. దేవాలయాల పరిసరాల్లో ట్రాక్టర్ డోజర్ సహాయంతో పిచ్చి మొక్కలు, చెత్తాచెదారం తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ యువ నాయకుడు రహమత్ అలీ పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే ఏఎంసి డైరెక్టర్ నర్సింలు, వార్డు సభ్యుడు బొమ్మగళ్ల నర్సింలు, నాయకులు బాల్‌రాజ్, ఎర్రగారి రమేష్, బొమ్మగళ్ల లింగం, గంగిశెట్టి శ్రీశైలం, కొమ్ము సాయి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కేశమోని రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# దేవేందర్ నగర్ లో డేంజర్ బిల్డింగులు??

కూత వేటు దూరంలో టౌన్ ప్లానింగ్ కార్యాలయం??
పర్మిషన్లు లేవు... పరిమితులు లేవు... ఐదారు అంతస్తులు ఎలా?
నోటరీ ప్లాట్లపై బహుళ అంతస్తుల భవనాలు... ఎవరి అండ?
టౌన్ ప్లానింగ్ నిబంధనలు కాగితాలకే పరిమితమా?
సెట్‌బ్యాక్ లేదు... రోడ్డు ప్రమాణాలు లేవు...
అయినా నిర్మాణాలకు గ్రీన్ సిగ్నలా?
ఫిర్యాదులు వస్తున్నా నోటీసులకే
పరిమితమవుతున్న చర్యలు ఎందుకు?
అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ,
మున్సిపల్ శాఖలు చేతులెత్తేశాయా?
ముడుపుల మాటలేనా...
అక్రమాలపై చర్యలు ఎందుకు కనిపించట్లేదు?
దేవేందర్ నగర్‌లో డేంజర్
బిల్డింగులు... ప్రజల భద్రతకు ఎవరు బాధ్యులు?
నిబంధనలు ఉల్లంఘించిన
నిర్మాణాలపై ఉన్నతాధికారులు స్పందిస్తారా?
దేవేందర్ నగర్‌లో అక్రమ నిర్మాణాల జోరు...
అధికారులు ఎందుకు మౌనం?
పర్మిషన్లు లేవు... పరిమితులు లేవు...
నోటరీ ప్లాట్లలో ఐదారు అంతస్తుల భవనాలు??
టౌన్ ప్లానింగ్, రెవెన్యూ అధికారుల
పనితీరుపై స్థానికుల తీవ్ర ఆగ్రహం??




















**తెలుగు జ్యోతి న్యూస్ దేవేందర్ నగర్ : జూలై 26**

గాజులరామారం సర్కిల్ పరిధిలోని దేవేందర్ నగర్, రావి నారాయణరెడ్డి నగర్, ఈస్ట్ ఫేజ్-1, పోచమ్మ బస్తి ప్రాంతాల్లో నిర్మాణ నిబంధనలను బేఖాతరు చేస్తూ భారీ ఎత్తున బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నారనే ఆరోపణలు తీవ్ర చర్చకు దారితీశాయి. రిజిస్ట్రేషన్ లేని నోటరీ ప్లాట్లలో సైతం భవన అనుమతులు లేకుండా లేదా అనుమతులకు విరుద్ధంగా ఐదారు అంతస్తుల వరకు నిర్మాణాలు కొనసాగుతున్నప్పటికీ సంబంధిత టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.
స్థానికుల కథనం ప్రకారం, చిన్నపాటి గృహ నిర్మాణాల విషయంలో నిబంధనలు గుర్తొచ్చే అధికారులకు, భారీ భవనాల విషయంలో మాత్రం అవే నిబంధనలు కనిపించడం లేదని విమర్శిస్తున్నారు. "ఆరడుగులు ముందుకు వచ్చినా అడిగేవాడు లేడు... ఐదంతస్తులు కట్టినా ఆపేవాడు లేడు" అనే పరిస్థితి నెలకొనడం వెనుక కారణాలేమిటని ప్రశ్నిస్తున్నారు. భవన నిర్మాణాల్లో తప్పనిసరిగా పాటించాల్సిన సెట్‌బ్యాక్‌లు, రోడ్డు వెడల్పుకు అనుగుణంగా వదలాల్సిన స్థలం, పార్కింగ్ సౌకర్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి వినియోగ సామర్థ్యం వంటి ప్రాథమిక ప్రమాణాలు పూర్తిగా విస్మరించబడుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నిర్మాణాలు భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు, పారిశుద్ధ్య ఇబ్బందులు, అగ్నిప్రమాదాల సమయంలో రక్షణ చర్యలకు ఆటంకాలు, నీటి కొరత వంటి సమస్యలకు దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, స్థానికులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేయడానికే పరిమితమవుతున్నారని ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం లేదా పనులు నిలిపివేయడం వంటి కఠిన చర్యలు కనిపించడం లేదని, దీంతో నిబంధనలు ఉల్లంఘించే వారికి పరోక్షంగా ప్రోత్సాహం లభిస్తోందని స్థానికులు అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టౌన్ ప్లానింగ్ విభాగం తన పర్యవేక్షణ బాధ్యతను నిర్వర్తిస్తోందా? రెవెన్యూ శాఖ భూముల చట్టబద్ధతను పరిశీలిస్తోందా? మున్సిపల్ అధికారులు నిర్మాణాలపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నారా? అనే ప్రశ్నలు ప్రజల నుంచి వినిపిస్తున్నాయి. మరికొందరు స్థానికులు అధికారుల పనితీరుపై అవినీతి ఆరోపణలు కూడా చేస్తున్నారు.
అయితే ఈ ఆరోపణలపై సంబంధిత శాఖలు ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. దేవేందర్ నగర్ పరిధిలో కొనసాగుతున్న నిర్మాణాలపై జిల్లా ఉన్నతాధికారులు ప్రత్యేక విచారణ చేపట్టి, ప్రతి భవనానికి సంబంధించిన అనుమతులు, స్థల రికార్డులు, నిర్మాణ నిబంధనల అమలును సమగ్రంగా పరిశీలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిబంధనల ఉల్లంఘన తేలితే బాధ్యులైన నిర్మాణదారులతో పాటు విధుల్లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# లాఠీలను ఎదిరించి.. ఢిల్లీ పీఠాన్ని కదిలించి..
# నీట్ ఉద్యమంలో,, జన్ జెడ్,, చారిత్రక విజయం.

**తన్నీరు హరీష్ రావు మాజీ మంత్రి, శాసనసభ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, సిద్దిపేట శాసనసభ్యులు.**
**సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, బి ఆర్ ఎస్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు.**

**తెలుగు జ్యోతి జాతీయ దినపత్రిక**
**జులై 15 సంగారెడ్డి ప్రతినిధి.**




దేశవ్యాప్తంగా లక్షలాదిమంది నిరుపేద, మధ్యతరగతి విద్యార్థుల ఆశలను, కలలను చింద్రం చేసిన, నీ పేపర్ లీకేజీ కుంభకోణం కేంద్ర ప్రభుత్వ చేతకానితనానికి నిలువెత్తు అద్దం పడుతుంది. ఎన్నో ఏళ్లుగా రాత్రింబవళు కష్టపడి చదివిన విద్యార్థుల భవిష్యత్తును కొందరు దళారులు, అక్రమార్కులు మార్కెట్లో అమ్ముకోవడం మన విద్య వ్యవస్థకే అతి పెద్ద అవమానం. అయితే ఈ అన్యాయాన్ని మౌనంగా భరించకుండా తమ హక్కుల సాధన కోసం నేటి యువత ఢిల్లీ విధుల్లోకి వచ్చి చేసిన పోరాటం దేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఘట్టం అన్నారు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్.
తమకు జరిగిన అన్యాయంపై నిలదీస్తూ, న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో విద్యార్థులు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షలు, శాంతియుత ఆందోళనలు దేశం మొత్తాన్ని కదిలించాయి, కానీ విద్యార్థుల బాధను అర్థం చేసుకొని భరోసా కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం వారిపై పోలీసులతో నాటి చారి చేయించడం అత్యంత దారుణం అన్నారు. హక్కుల కోసం ప్రశ్నించే గొంతులను పోలీసు బలగాలతో, దౌర్జన్యాలతో అంచివేయాలని చూడటం పాలకుల అహంకారానికి నిదర్శనం అన్నారు. లాటి దెబ్బలకు నెత్తురోలుతున్న వెనక్కి తగ్గకుండా వెనక్కి తగ్గకుండా నిలబడిన యువత తెగువ ముందు కేంద్రం అణిచివేత వ్యూహాలు పటాపంచాలయ్యాయి అన్నారు. ఈ మహా ఉద్యమం దెబ్బకు ఎట్టకేలకు ఢిల్లీ పీఠం కదిలింది. లక్షలాదిమంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు విధుల్లోకి వచ్చి నినాదిస్తుంటే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కేవలం నామమాత్రపు ప్రకటనలు చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేశారు. కానీ యువత పట్టు వదలని పోరాటం, దేశవ్యాప్తంగా వెల్లువెత్తిన ఆగ్రహం చూసి చివరికి కేంద్ర ప్రభుత్వం మెట్టు దిగక తప్పలేదు అన్నారు. ఈ అక్రమాలకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయడం ముమ్మాటికి మన విద్యార్థుల పోరాట విజయమే. ఇది కేవలం ఒక మంత్రి రాజీనామా మాత్రమే కాదు.. ఢిల్లీ పాలకుల అహంకారం పై మన ( జెన్ జడ్ )సాధించిన చారిత్రాత్మక విజయం. తన్నీరు హరీష్ రావు శాసనసభ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ నీట్ పోరాటం దేశ యువత ఆత్మగౌరవ సమరానికి ప్రత్యేకగా నిలిచింది. ఈ తరం యువత కేవలం సోషల్ మీడియాకే పరిమితం అని తక్కువ అంచనా వేసిన వారికి, వాళ్లు రోడ్లమీద వస్తే ఎంతటి బలమైన ప్రభుత్వాలైనా తలవంచక తప్పదని ఈ ఉద్యమం నిరూపించింది. అయితే మంత్రి రాజీనామా తోనే సమస్య పూర్తిగా పరిష్కారం కాదు. నీట్ అక్రమాల వెనుక ఉన్న అసలు సూత్రధారులు అందరికీ కఠిన శిక్షలు పడే వరకు, బాధితులైన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకూ ఈ పోరాట స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలి. విద్యా వ్యవస్థలో పూర్తి పారదర్శకత తీసుకువచ్చేంత వరకు విద్యార్థులకు యువతకు అండగా, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిలబడతామన్నారు.

## యువత ఆకాంక్షలకు కేంద్రం ప్రాధాన్యత: పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జులై 26**



యువత భవిష్యత్తు, వారి ఆకాంక్షలకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని బీజేపీ నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. నీట్ పరీక్ష అంశంపై విద్యార్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలను కేంద్ర ప్రభుత్వం గౌరవిస్తోందని తెలిపారు. విద్యార్థుల భావాలను అర్థం చేసుకుని తగిన నిర్ణయాలు తీసుకుంటోందని, ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా యువత భవిష్యత్తు, దేశ ప్రయోజనాల దృష్ట్యా చూడాలని సూచించారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ అంశాన్ని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగించుకోవాలని చూస్తున్నప్పటికీ, ప్రధాని మోదీ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇస్తూ నిర్ణయాలు తీసుకుంటారని అన్నారు. దేశంలో ఎలాంటి సమస్య వచ్చినా యువత ఐక్యంగా, బాధ్యతాయుతంగా స్పందించాలని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు.

## బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా జక్కుల రవి యాదవ్ నియామకం





జక్కుల రవి యాదవు ను సన్మానించిన బిజెపి నాయకులు

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జూలై 27**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బిజెపి ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులుగా జక్కుల రవి యాదవ్ నియమించడంతో ప్రగతి నగర్ బిజెపి ఆఫీస్ నందు ఘన సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు నరేంద్ర చౌదరి , రాష్ట్ర బీజేపీ టీచర్స్ సెల్ సహ-కన్వీనర్ సుమన్ రావు, సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రవి యాదవ్ మాట్లాడుతూ బిజెపి పెద్దలు నా మీద నమ్మకంతో జిల్లా ఓ బి సి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు ధన్యవాదాలు తెలిపారు. వెనుకబడిన తరగతుల (బీసీల) బలోపేతానికి, వారి హక్కుల సాధనకు మరియు సమస్యల పరిష్కారానికి నా శాయశక్తులా విశేషంగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నాయకులు శ్రీధర్ రెడ్డి, ప్రగతి నగర్ బీజేపీ ప్రధాన కార్యదర్శి మధన్ గౌడ్ , ఉపాధ్యక్షులు నరేష్, సత్యనారాయణ, కార్యదర్శులు లక్ష్మి, వెంకటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ వెంకట్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు శంకర్ రావు మరియు వారి బృందం, మహిళా మోర్చా అధ్యక్షురాలు మోక్ష శ్రీ, గాజుల సుజాత, రూపాలి, రాధిక, యువమోర్చా అధ్యక్షులు దొడ్డ పవన్, ప్రధాన కార్యదర్శి రామరాజు, ఉపాధ్యక్షులు వంశీ కిషోర్ , శివ కుమార్ రాజు, కార్తీక్, సుభదీర్, సీనియర్ నాయకులు ఆనందోబ్రహ్మ , చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. .

## పెద్ద చెల్మడ జెడ్ పి హెచ్ ఎస్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన.



స్థానిక సర్పంచ్ రాధాబాయి బాలకృష్ణ జోషి పూజ నిర్వహించి ప్రారంభించారు.

**తెలుగు జ్యోతి దినపత్రిక 26 జూలై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,మునిపల్లి మండలంలోని పెద్దచెల్ మెడ గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ నూతన పాఠశాల భవనానికి ఈరోజు స్థానిక సర్పంచ్ రాధాబాయి బాలకృష్ణ జోషి శంకుస్థాపన చేయడం జరిగింది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రికి జెడ్ పి హెచ్ ఎస్ భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాధాబాయి బాలకృష్ణ జోషి మాట్లాడుతూ గతంలో మన ప్రియతమ మంత్రి దామోదర రాజనర్సింహ ఇచ్చిన వాగ్దానం ప్రకారం జడ్పీహెచ్ఎస్ పెద్ద చలిమడ పాఠశాలకు నూతన పాఠశాల నిర్మాణం కొరకు కోటి 62 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ పెద్ద చెల్లి మెడ నూతన పాఠశాల భవనం నిర్మాణానికి కృషిచేసిన మంత్రి కి మరియు స్థానిక సర్పంచ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిల్లోడి సతీష్ కుమార్, ఏఎంసి డైరెక్టర్ సుధాకర్ రెడ్డి, ఈ కార్యక్రమంలో మండల మాజీ మండల పరిషత్ అధ్యక్షులు రామిరెడ్డి, మరియు పద్మ దుర్గయ్య ఉపాధ్యాయులు, సోమలింగం, పి,దుర్గయ్య, సూరజ్, రవీందర్ ,కిష్టయ్య , కార్యదర్శి, శ్రీవాణి ,గ్రామ అధ్యక్షుడు ప్రభాకర్ ఉప సర్పంచ్ మరియు వార్డు సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.





# 114 రఫేల్ యుద్ధ విమానాల డీల్

భారత వాయుసేన యుద్ధ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే దిశగా తలపెట్టిన 114 రఫేల్ ఫైటర్ జెట్ల మెగా ఒప్పందంలో కీలక పరిణామం జరిగింది. ఈ ప్రాజెక్టుకు సంబంధించి భారత ప్రభుత్వం ఈ ఏడాది మే నెలలో పంపిన లెటర్ ఆఫ్ రిక్వెస్ట్‌కు ఫ్రాన్స్ ప్రభుత్వం ఆగస్ట్ మధ్య నాటికి తన అధికారిక ప్రతిస్పందన తెలియజేయనుంది. రక్షణ శాఖ వర్గాల సమాచారం ప్రకారం మే నెలలో భారత్ పంపిన ప్రతిపాదనకు ఫ్రాన్స్ ఆగస్ట్ మధ్య వరకు సమయం కోరింది. ఫ్రాన్స్ నుంచి అధికారికంగా సమాధానం వచ్చాక ఇరు దేశాల మధ్య విమానాల ధర, రవాణా, సాంకేతిక పరిజ్ఞాన బదిలీ, దేశీయంగా తయారీ నిబంధనలపై ద్వైపాక్షిక చర్చలు వేగవంతం కానున్నట్లు తెలుస్తోంది.

**భారత్‌లోనే 94 రఫేల్స్ తయారీ**

ఈ ప్రాజెక్టులో అత్యంత కీలక అంశం 94 రఫేల్ విమానాల్ని భారత్‌లోనే తయారు చేయడం. ఫ్రాన్స్‌కు చెందిన డసాల్ట్ ఏవియేషన్ భారతీయ భాగస్వామ్య సంస్థతో కలిసి దేశీయంగా ఉత్పత్తి చేపట్టనుంది. మిగతా విమానాల్ని ఫ్రాన్స్ నుంచి నేరుగా సరఫరా చేస్తారు. ఇక్కడ మరో ముఖ్యమైన విషయం ఏంటంటే, ఫ్రాన్స్ వెలుపల తొలిసారి రఫేల్ యుద్ధ విమానాల తయారీ భారత్‌లోనే జరగనుంది. దీంతో 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమానికి మరింత బలం చేకూరే అవకాశం ఉంది. ఇంకా భారత రక్షణ తయారీ రంగానికి ఇది కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ ప్రాజెక్టు ద్వారా దాదాపు 50 శాతం లోకలైజేషన్ (స్వదేశీకరణ) సాధించొచ్చని



భావిస్తున్నారు. ఇంకా ఈ డీల్ ద్వారా భారతీయ సాంకేతికతతో తయారైన స్వదేశీ క్షిపణులు, ఆయుధ వ్యవస్థల్ని రఫేల్ విమానాల్లో సులభంగా సమీకరించే వెసులుబాటు కూడా భారత్‌కు లభిస్తుంది.

**తగ్గుతున్న స్క్వాడ్రన్ బలం- రఫేల్ అత్యవసరం!**

ప్రస్తుతం భారత వాయుసేన స్క్వాడ్రన్ బలం క్రమంగా తగ్గుతోంది. రష్యా సాంకేతికతకు చెందిన పాత మిగ్ రకం యుద్ధ విమానాల్ని దశలవారీగా సేవల నుంచి ఉపసంహరిస్తుండటం, మరోవైపు స్వదేశీ తేజస్ మార్క్-1ఏ, తేజస్ మార్క్- 2 విమానాల ఉత్పత్తి, సరఫరాలో జాప్యం ఎదురవుతోంది. ఇంకా ప్రస్తుతం వాయుసేనకు అవసరమైన 42.5 స్క్వాడ్రన్లకు బదులుగా కేవలం 29 స్క్వాడ్రన్లు మాత్రమే ఉండటంతో కొత్త యుద్ధ విమానాల అవసరం అత్యవసరంగా మారింది. ఈ నేపథ్యంలోనే కొత్త రఫేల్ విమానాల కొనుగోలు, భారత వాయుసేన సామర్థ్యాన్ని పెంచేందుకు కీలకంగా భావిస్తున్నారు.

2024లో రక్షణ శాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత వాయుసేన సామర్థ్యాన్ని మరింత పెంచే దిశగా సమగ్ర అధ్యయనం నిర్వహించారు. ఆ రిపోర్ట్ ఆధారంగా రక్షణ మంత్రిత్వ శాఖ ఈ ప్రాజెక్టును వేగంగా ముందుకు తీసుకెళ్తోంది. అలాగే డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ కూడా 4 నెలల కిందటే భారత వాయుసేన ప్రతిపాదించిన 114 రఫేల్ జెట్ల కొనుగోలు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. ఇప్పుడు ఫ్రాన్స్ అధికారిక స్పందన అనంతరం ఈ బిలియన్ డాలర్ల రక్షణ ఒప్పందం నెక్స్ట్ స్టేజ్‌లోకి ప్రవేశించనుంది.

**200 దాటనున్న రఫేల్ జెట్లు**

ప్రస్తుతం భారత వాయుసేన, భారత నౌకాదళం కలిసి 62 రఫేల్ విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయి. తాజాగా 114 విమానాల ఒప్పందం పూర్తయితే దేశంలో రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 176 కు చేరుతుంది. అదనంగా భారత నౌకాదళం మరో 31 రఫేల్- మెరైన్ విమానాల్ని తీసుకోవాలని ఆసక్తి చూపడంతో ఇది కూడా పూర్తయితే భవిష్యత్తులో మొత్తం రఫేల్ యుద్ధ విమానాల సంఖ్య 200 దాటే అవకాశం ఉంది. ఈ 114 రఫేల్ జెట్ల కొనుగోలు డీల్ విలువ ఏకంగా రూ. 3.25 లక్షల కోట్ల వరకు ఉంటుందని అంచనా. ప్రస్తుతం భారత వాయుసేన దగ్గర 36 రఫేల్ యుద్ధ విమానాలు సేవల్లో ఉన్నాయి.

## భారత రైల్వేలో కొత్త శకం..




భారత రైల్వే చరిత్రలో ఒక కొత్త అధ్యాయం మొదలైంది. దేశీయంగా అభివృద్ధి చేసిన తొలి హైడ్రోజన్ రైలు తన ప్రయోగాత్మక పరుగును విజయవంతంగా పూర్తి చేసింది. 10 కోచ్‌ల ఈ రైలు 1,200 కిలోమీటర్లకు పైగా ప్రయాణించి, ఏకంగా 3,200 లీటర్ల డీజిల్ వినియోగాన్ని ఆదా చేసినట్లు రైల్వే మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ రైలు ప్రయాణ సమయంలో కర్బన ఉద్గారాలకు బదులుగా కేవలం నీటి ఆవిరిని మాత్రమే విడుదల చేయడం దీని ప్రత్యేకత. హైడ్రోజన్, ఆక్సిజన్ మధ్య రసాయన చర్య ద్వారా విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకుంటూ ఈ రైలు నడుస్తుంది. దీనివల్ల పొగ గానీ, కర్బన ఉద్గారాలు గానీ వెలువడవు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రైలు రవాణా వ్యవస్థల్లో ఇది అత్యంత పర్యావరణ హితమైనదిగా నిలుస్తోంది. ఈ రైలులో 2,400 కిలోవాట్ల మొత్తం శక్తిని అందించే రెండు హైడ్రోజన్ పవర్ కార్లు, లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీలు, హైడ్రోజన్ సిలిండర్లు ఉన్నాయి. ప్రస్తుతం జింద్ - సోనిపట్ మధ్య ఈ రైలును విజయవంతంగా నడిపారు. త్వరలోనే ఢిల్లీ మార్గంలోనూ దీని ప్రయోగాత్మక పరుగులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ, ఈ రైలు సాంకేతికత పూర్తిగా స్వదేశీ అని, 'ఆత్మనిర్భర్ భారత్' దార్శనికతకు ఇది నిదర్శనమని అన్నారు. ఈ టెక్నాలజీకి సంబంధించిన మేధో సంపత్తి హక్కులను (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ) భారత్ నిలుపుకుందని, భవిష్యత్తులో ఇతర దేశాలకు ఎగుమతి చేసేందుకు మార్గం సుగమం అయిందని ఆయన వివరించారు.

# పాక్ చేసే ఎలాంటి దుస్సాహసానికైనా ఊహించని స్థాయిలో బదులిస్తాం

పాకిస్థాన్ ఎలాంటి దుస్సాహసానికి పాల్పడినా, అది ఊహించని స్థాయిలో భారత్ ప్రతిస్పందించే సామర్థ్యం కలిగి ఉందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని దెబ్బతీసే ప్రతి కుట్రకు ఇదే సమాధానమని హెచ్చరించారు. కార్గిల్ విజయ్ దివస్ 27వ వార్షికోత్సవం సందర్భంగా లద్దాఖ్ ద్రాస్ సెక్టార్‌లోని యుద్ధ స్మారకం వద్ద రాజ్‌నాథ్ సింగ్ పుష్పగుచ్ఛం సమర్పించి వీర జవాన్లకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కార్గిల్ యుద్ధ స్మారక వర్చువల్ పోర్టల్‌ను కూడా ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ భారత సైనికుల ధైర్యసాహసాలను కొనియాడారు.

కార్గిల్ యుద్ధం కేవలం సైనిక, దౌత్య విజయం మాత్రమే కాదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. భారత జవాన్ల అజేయ సాహసం, అసాధారణ వీరత్వాన్ని ప్రపంచం మొత్తం చూసిన చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో భారత సైనికులు ప్రదర్శించిన పరాక్రమం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని, ప్రతి భారతీయుడు గర్వపడే విజయమని కొనియాడారు. ఇక ఇటీవల 'ఆపరేషన్ సిందూర్' విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా దానిని గుర్తు చేసుకున్నారు. ఆ ఆపరేషన్‌లో భారత సైనికులు, అధికారులు ఉగ్రవాదులకు, వారికి మద్దతు ఇచ్చే శక్తులకు మరచిపోలేని గుణపాఠం చెప్పారని అన్నారు. భారత్‌పై ఎలాంటి దుష్ప్రయత్నం జరిగినా దానికి మరింత కఠినంగా బదులిచ్చే శక్తి దేశానికి ఉందని స్పష్టం చేశారు. భారత సార్వభౌమత్వాన్ని సవాలు చేసే ప్రతి చర్యకు ఇదే ఫలితం



ఉంటుందని ఈ వేదిక నుంచే స్పష్టమైన సందేశం ఇస్తున్నానని పేర్కొన్నారు.

**దేశ ఐక్యతకు అమరులే నిదర్శనం**

కార్గిల్ యుద్ధ స్మారక స్థూపాన్ని పరిశీలిస్తే అది మొత్తం భారతదేశానికి ప్రతిబింబంగా కనిపిస్తుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. హిమాచల్‌ప్రదేశ్, నాగాలాండ్, మేఘాలయ, తమిళనాడు సహా దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన అమర జవాన్ల పేర్లు అక్కడ కనిపిస్తాయని చెప్పారు. దేవాలయాలు, మసీదులు, గురుద్వారాలు, చర్చిలకు వెళ్లే వివిధ మతాలకు చెందిన సైనికులు దేశ రక్షణ కోసం ఒకటిగా పోరాడి ప్రాణత్యాగం చేశారని గుర్తు చేశారు. దేశాన్ని విభజించాలని కలలు కనే వారు ఈ అమరుల పేర్లు చెక్కిన గోడను చూడాలని, అదే వారి కుట్రలకు సమాధానమని వ్యాఖ్యానించారు.

**'తగిన సమాధానం ఇచ్చేందుకు పూర్తిగా సిద్ధం'**

'భారత్ సెమీకండక్టర్లను తయారు చేస్తుంటే, పాకిస్తాన్ ఆత్మాహుతి దళాలను ఉత్పత్తి చేస్తోంది. భారత్ అంతరిక్ష యాత్రలకు ప్రసిద్ధి చెందితే, పాకిస్తాన్ ప్రాక్సీ మిషన్లను నడుపుతోంది. భారత్ అంతరిక్షంలోకి ఉపగ్రహాలను పంపు తుంటే, పాక్ మాత్రం సరిహద్దు దాటించి ఉగ్రవాదులను పంపడంలో నిమగ్నమై ఉంది. భారతదేశం ప్రపంచానికి సాఫ్ట్‌వేర్‌ను అందిస్తుంటే, పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని సరఫరా చేస్తోంది. భారతదేశం డేటా సెంటర్లను నిర్మిస్తుంటే, పాకిస్తాన్ రాడికలైజేషన్ కేంద్రాలను నిర్మిస్తోంది. భారతదేశం యూపీఐ ద్వారా ప్రపంచాన్ని అనుసంధానిస్తుంటే, పాకిస్తాన్ హవాలా ద్వారా ఉగ్రవాదాన్ని అనుసంధానిస్తోంది. మన మార్గాలు వేరు. పాకిస్తాన్ తన దుష్ట పన్నాగాలతో మన పురోగతికి ఆటంకం కలిగించడానికి ప్రయత్నిస్తే, మన ధైర్యవంతులైన సాయుధ దళాలు తగిన విధంగా సమాధానం ఇవ్వడానికి పూర్తిగా సిద్ధంగా ఉన్నాయి' అని రాజ్?నాథ్ సింగ్ అన్నారు. అంతకుముందు ఎక్స్ వేదికగా కూడా రాజ్‌నాథ్ సింగ్ కార్గిల్ అమరులకు నివాళులర్పించారు. 1999లో కార్గిల్ పర్వత శిఖరాలపై దేశ రక్షణ కోసం అసాధారణ ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణత్యాగం చేసిన ప్రతి సైనికుడికి దేశం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. భారత సాయుధ దళాల అచంచల ధైర్యం, త్యాగం, దేశభక్తి భావితరాలకు దేశసేవ, విధి నిర్వహణ, మాతృభూమి కోసం సర్వస్వం అర్పించే స్ఫూర్తిని అందిస్తూనే ఉంటాయని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.

## కార్గిల్ వీరుల శౌర్యం దేశానికి స్ఫూర్తి'




కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత సాయుధ దళాల వీర జవాన్లకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. దేశ భద్రత కోసం అసాధారణ ధైర్యసాహసాలు, అంకితభావంతో పోరాడిన సైనికుల పట్ల యావత్ దేశం కృతజ్ఞతాభావంతో ఉందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్?లో పోస్ట్ చేస్తూ, కార్గిల్ యుద్ధ వీరుల పరాక్రమాన్ని స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల పరిస్థితుల్లోనూ భారత్ భూభాగాన్ని రక్షించేందుకు వారు కనబరిచిన శౌర్యం దేశానికి గర్వకారణంగా నిలుస్తుందని తెలిపారు. మన మాతృభూమి రక్షణ కోసం తమ ప్రాణాలను అర్పించిన ఆ వీర యోధులకు నివాళులు అర్పిస్తున్నాని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఎక్స్?లో పోస్ట్ చేశారు. వారి సాటిలేని ధైర్యసాహసాలు, అచంచలమైన సంకల్పం, దేశభక్తి భావి తరాలకు నిరంతరం స్ఫూర్తినిస్తూనే ఉంటుందని అన్నారు. వారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని పేర్కొన్నారు.

**భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తి : మోదీ**

"కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారత భద్రత కోసం అసాధారణ ధైర్యం, అంకితభావం ప్రదర్శించిన మన వీర సైనికులకు దేశం తన కృతజ్ఞతను తెలియజేస్తోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వారు కనబరిచిన పరాక్రమం ఎప్పటికీ జాతీయ గర్వానికి ప్రతీకగా నిలుస్తుంది. 1999 కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన వీర జవాన్ల దేశభక్తి, విధి నిర్వహణలో వారి నిబద్ధత భావితరాలకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుంది. దేశం కోసం చేసిన వారి త్యాగాన్ని భారత ప్రజలు ఎప్పటికీ మరువలేరు" అని ప్రధాని పేర్కొన్నారు.

మరోవైపు 1999 కార్గిల్ యుద్ధం తర్వాత కూడా చొరబాటుదారుల ఉద్దేశంలో ఎలాంటి మార్పు రాలేదని, ప్రాక్సీ యుద్ధం, చొరబాట్ల వంటి మార్గాల ద్వారా భారత్‌ను అస్థిరపరిచే ప్రయత్నాలు కొనసాగుతున్నాయని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. అయితే అలాంటి ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనేందుకు భారత సైన్యం పూర్తిస్థాయిలో సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. కార్గిల్ విజయ్ దివస్ వార్షికోత్సవం సందర్భంగా శనివారం లద్దాఖ్‌లోని ద్రాస్ వద్ద సైనికుల కోసం ఏర్పాటు చేసిన 'శౌర్య భోజ్' కార్యక్రమంలో ప్రసంగిస్తూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. దేశ రక్షణ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాజ్?నాథ్ అన్నారు. సాయుధ దళాల ఆధునికీకరణకు కేంద్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సైన్యానికి అత్యాధునిక ఆయుధాలు, సాంకేతిక పరికరాలు, అత్యుత్తమ శిక్షణ అందించేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంతో రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహిస్తున్నామని, ఈ దిశగా భారత సాయుధ దళాలు ప్రపంచంలోనే అత్యుత్తమ సైన్యంగా ఎదుగుతాయనే పూర్తి విశ్వాసం తనకు ఉందని పేర్కొన్నారు.

**'దేశభక్తే సైనికుల అసలైన బలం'**

కార్గిల్ యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగాలను రాజ్‌నాథ్ సింగ్ స్మరించుకున్నారు. అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులు, తక్కువ ఆక్సిజన్, తీవ్ర చలిని లెక్కచేయకుండా భారత భూభాగాన్ని తిరిగి స్వాధీనం చేసుకున్న వీర జవాన్ల ధైర్యసాహసాల వల్లే నేడు దేశ ప్రజలు స్వేచ్ఛగా, గర్వంగా జీవిస్తున్నారని కొనియాడారు. ద్రాస్‌లో ఉండటం తనకు ఎంతో గర్వకారణమని, అక్కడ అనుభవిస్తున్న భావోద్వేగాలను మాటల్లో చెప్పలేనని అన్నారు. భారత సైనికుల్లో ఉన్న దేశభక్తి, అంతర్గత ధైర్యసాహసాలే వారి గొప్ప బలమని పేర్కొన్నారు. ఈ విలువలు ఉన్నంతకాలం ప్రపంచంలో ఏ శక్తీ భారత్‌పై చెడు దృష్టి పెట్టే సాహసం చేయలేదని, చేయదని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**ఆపరేషన్ విజయ్‌తో చారిత్రక విజయం**

1999 మే నెలలో నియంత్రణ రేఖ (ఎల్ఓసీ) దాటి చొరబాటుదారులు కార్గిల్ ప్రాంతంలోని ఎత్తైన శిఖరాలను ఆక్రమించారు. శ్రీనగర్-లేహ్‌ను కలిపే జాతీయ రహదారి-1ఏను దెబ్బతీయాలన్న ఉద్దేశంతో ఈ చొరబాటు జరిగినట్లు అప్పట్లో వెల్లడైంది. ఈ పరిస్థితుల్లో భారత సైన్యం 'ఆపరేషన్ విజయ్' పేరుతో ప్రతిదాడి ప్రారంభించింది. అత్యంత క్లిష్టమైన పర్వత ప్రాంతాల్లో రెండు నెలలకు పైగా సాగిన సైనిక చర్యల్లో భారత జవాన్లు అడుగడుగునా పోరాడి, ఆక్రమిత ప్రాంతాలన్నింటినీ తిరిగి స్వాధీనం చేసుకున్నారు. జులై 26, 1999న ఆపరేషన్ విజయవంతంగా ముగియడంతో ఆ రోజును ప్రతి ఏడాది కార్గిల్ విజయ్ దివస్‌గా దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు.


# విద్యార్థుల డిమాండ్ న్యాయమైనదే

దిల్లీలో జులై 20న శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై జరిగిన పోలీసుల చర్యల గురించి కేంద్రంపై లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రంగా స్పందించారు. నిరసనకారులపై జరిగిన అమానుష దాడికి బాధ్యులెవరో వెల్లడించాలని అన్నారు. పెల్లెట్? గన్స్ వంటి ప్రాణాంతక ఆయుధాల వినియోగానికి ఎవరు అనుమతి ఇచ్చారో సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం అమిత్?షాకు లేఖ రాశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో శాంతియుత నిరసన ప్రతి పౌరుడి హక్కని, అలాంటి నిరసనకారుల భద్రతను కాపాడుతూ వారి సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

విద్యార్థులు న్యాయమైన, జవాబుదారీతనం కలిగిన విద్యా వ్యవస్థను కోరుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారని రాహుల్ గాంధీ తెలిపారు. అయితే వారి గొంతును వినాల్సిన బదులు భద్రతా బలగాలు విచక్షణారహితంగా బలప్రయోగానికి పాల్పడ్డాయని ఆరోపించారు. టియర్‌గ్యాస్‌తో పాటు ప్రాణాంతక ఆయుధాలు కూడా ఉపయోగించారని పేర్కొన్నారు. ఈ ఘటనల్లో వందలాది మంది తీవ్రంగా గాయపడ్డారని రాహుల్ గాంధీ అన్నారు. మహిళా విద్యార్థులపై కూడా పోలీసులు దాడులకు పాల్పడ్డారని, వారిని అవమానించే విధంగా ప్రవర్తించారంటూ ఆరోపించారు.

**'పెల్లెట్ గన్స్ వినియోగమే ఆందోళనకరమై విషయం'**

అత్యంత ఆందోళనకరమైన విషయం పెల్లెట్ గన్స్ వినియోగమేనని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. మీడియా, సామాజిక మాధ్యమాల్లో వెలువడిన కథనాల ప్రకారం పలువురు తీవ్ర గాయాలపాలయ్యారని, ఒక జర్నలిస్టు కూడా గాయపడినట్లు తెలిపారు. పెల్లెట్ గన్స్ కారణంగా తీవ్రంగా గాయపడిన 19 ఏళ్ల విద్యార్థి సాహిల్ లోచబ్‌ను తాను పరామర్శించినట్లు రాహుల్ గాంధీ లేఖలో పేర్కొన్నారు.



ప్రస్తుతం అతడు తీవ్రమైన నొప్పితో బాధపడుతున్నాడని, ఒక కన్ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.

**అమిత్ షాకు రాహుల్ ప్రశ్నలు**

దిల్లీలో విధులు నిర్వహించే భద్రతా బలగాలు చివరికి కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోనే పనిచేస్తాయని గుర్తుచేసిన రాహుల్ గాంధీ, ఈ ఘటనపై అమిత్ షాకు పలు ప్రశ్నలు సంధించారు. విద్యార్థులపై పెల్లెట్ గన్స్ సహా ప్రాణాంతక బలప్రయోగానికి మీరు అనుమతి ఇచ్చారా? ఒకవేళ ఇవ్వకపోతే ఆదేశాలు జారీ చేసింది ఎవరు? సాధారణ దుస్తుల్లో కనిపిస్తూ లాఠీలతో విద్యార్థులపై దాడి చేసిన వ్యక్తులు పోలీసులు లేదా స్వచ్ఛంద కార్యకర్తలా? వారిని అక్కడ మోహరించేందుకు అనుమతి ఇచ్చింది ఎవరు? ఈ ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

**'ప్రజాస్వామ్యంలో నిరసనలు కీలకం'**

శాంతియుత నిరసనలు ప్రజాస్వామ్య వ్యవస్థలో అత్యంత కీలకమైనవని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. నిరసనకారులపై ఇలాంటి హింసాత్మక చర్యలు ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తాయని అన్నారు. దేశ భవిష్యత్తైన యువత సమాధానాలు, జవాబుదారీతనం కోరుతోందని, వారి గొంతును ఎవరూ అణిచివేయలేరని లేఖలో పేర్కొన్నారు. విద్యార్థులపై జరిగినట్లు ఆరోపణలు వస్తున్న బలప్రయోగానికి కారణమైన వారిపై విచారణ జరిపి, బాధ్యులను చట్టపరంగా శిక్షించాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తున్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ, విద్యార్థులపై జరిగిన పరిణామాలకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని అన్నారు. ఈ మొత్తం వ్యవస్థకు నాయకత్వం వహిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విద్యార్థులకు, దేశ భవిష్యత్తుకు క్షమాపణ చెప్పాలని కోరారు.

నీట్-యూజీ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంపై బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రారంభమైన ఈ ఉద్యమానికి 'కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ)' నాయకత్వం వహించింది. జూన్ 20న జంతర్‌మంతర్‌లో ప్రారంభమైన నిరసనలు, జూన్ 28న సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించాయి. జులై 20న పార్లమెంట్ వైపు నిరసన ర్యాలీగా వెళ్తున్న ఆందోళనకారులపై పోలీసులు చేపట్టిన చర్యల తర్వాత ఈ ఉద్యమానికి మరింత మద్దతు లభించింది. అనంతరం ప్రభుత్వం సీజేపీ ప్రతినిధులతో చర్చలు జరిపి వారి డిమాండ్లను అంగీకరించింది.

# ఎక్స్‌ప్రెస్‌లుగా ఆర్డినరీ బస్సులు

-మొదటిపేజీ తరువాయి

పడుతున్నారు. ఎక్కువ ధరకు టికెట్ చెల్లిస్తున్నా, ఆలస్యంగా గమ్యస్థానికి చేరుకుంటున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, బస్సు ఏదైతే ఏంటి, ప్రజలకు అందుబాటులో ఉంది కదా అని అనుమానం రావడం సహజం. కానీ వాటి ప్రయాణ సమయాల్లో తేడా ఉంటుందని మాత్రం మర్చిపోవద్దు. బస్సులో ఎక్స్‌ప్రెస్ బోర్డు కనిపించగానే త్వరగా వెళ్లిపోవచ్చని అనుకుంటారు. ఎందుకంటే ఆర్డినరీ కంటే ఎక్స్‌ప్రెస్ బస్సులు త్వరగా గమ్యస్థానానికి చేరుకుంటాయి. అయితే ఇలా బస్సులను మార్చడం వల్ల అధిక ధర చెల్లించినా, ఆలస్యంగా గమ్యానికి చేరుకుంటోందని ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రోజువారీ ప్రయాణికులకు ఇబ్బంది**

గ్రామాల్లో ఎక్స్‌ప్రెస్‌లకు స్టాప్ ఉండదు. అయితే ఆయా ప్రాంతాల వారు ఆర్డినరీ బస్సులు కోసం ఎదురు చూస్తుంటారు. మరి ఆర్టినరీ బస్సులను, ఎక్స్‌ప్రెస్‌లుగా మారిస్తే బస్సుల సంఖ్య తగ్గి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగాలు ఇబ్బందులు పడుతున్నారు.

**షెడ్యూల్డ్ సర్వీసులు ఉన్నప్పటికీ**

సాధారణ, ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసుల సమయాలకు సంబంధించి డిపోలు ముందుగానే ప్రణాళికలను ఏర్పాటు చేసుకుంటాయి, దానికి అనుగుణంగానే బస్సులను నడుపుతాయి. అయితే, కొంతకాలంగా ఎక్స్‌ప్రెస్ బస్సుల స్థానంలో సాధారణ బస్సులు నడుస్తున్నాయి. వాస్తవానికి ఈ



మార్గాలకు షెడ్యూల్ చేసిన బస్సులు ఎక్కడికి వెళ్తున్నాయో స్పష్టంగా తెలియడం లేదు. అంతేకాకుండా, వసూలు చేస్తున్న ఛార్జీలు సాధారణ సర్వీసు స్థాయిని ప్రతిబింబించడం లేదు. కేవలం ఎక్స్‌ప్రెస్ బోర్డును ప్రదర్శించినప్పటికీ, కార్పొరేషన్ ఎక్స్‌ప్రెస్ రేట్ల ప్రకారమే ఛార్జీలను వసూలు చేస్తోంది. సాధారణంగా, ఆర్డినరీ బస్సులు గంటకు 60 కిలోమీటర్ల కంటే తక్కువ వేగంతో ప్రయాణిస్తాయి. అయితే ఎక్స్‌ప్రెస్ బస్సులు గంటకు 80 కిలోమీటర్ల వేగాన్ని అందుకోగలవు. దీనివల్ల వేగవంతమైన ప్రయాణ ప్రయోజనం లభిస్తుంది. ఇంధనాన్ని ఆదా చేసి, మైలేజీ ఆదాయాన్ని పెంచుకోవడానికి ఆర్టీసీ అధికారులు ఉద్దేశపూర్వకంగా బస్సులను ఈ విధంగా నడుపుతున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్ డిపో నుంచి బయలుదేరే బస్సుల విషయంలో ఈ పద్ధతి ఎక్కువగా ఉందని ఆరోపణలు వస్తున్నాయి. ఎక్స్‌ప్రెస్ బస్సులు మార్గంలో తక్కువ చోట్ల ఆగుతాయి. అయినప్పటికీ సీటింగ్ ఏర్పాట్లు సాధారణ బస్సులలో ఉన్నట్లే ఉంటాయి. అధిక ఛార్జీలు, వేగం లేకపోవడంపై ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కండక్టర్లు, డ్రైవర్లతో వాగ్వాదాలకు దిగుతున్నారు. దీంతో ఆర్టీసీ సిబ్బంది కూడా ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## జెన్-జీ నిరసనలకు హైదరాబాద్ యువత మద్దతు

# జంతర్ మంతర్‌కు ఇక్కడి నుంచే ఫుడ్

'ఒక అన్యాయం నిన్ను ఆగ్రహంతో ఊగిపోయేలా చేయకుంటే నువ్వు ఇప్పటికే బానిసత్వాన్ని అంగీకరించినట్లుగా లెక్క' ఈ వాక్యం చదువుతుంటే శరీరం గగుర్పాటుకు గురవుతోందా జీవితాన్ని రంగరించి, సమాజంలోని మంచీచెడులను కాచివ డబోసిన అనుభవజ్ఞులు ఎవరో రాసినట్లుగా అనిపిస్తోందా కానీ, నిత్యం సోషల్ మీడియాలో మునిగిపోతుంటారని, సమాజంపై బాధ్యత లేకుండా వ్యవహరిస్తుంటారని మంచీ, చెడుల విచక్షణ లేకుండా ఉంటారనే అపవాదును ఎదుర్కొనే జెన్-జీ కుర్రాళ్లు హైదరాబాద్ నగరంలో ఇటీవల సంధించిన అక్షర అస్త్రాలవి.

**జెన్-జీ నిరసనలకు హైదరబాదీల మద్దతు**

నీట్ పేపర్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాలని, ఎన్‌టీఏ(నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ)ను ప్రక్షాళన చేయాలని, బాధ్యులను శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్?మంతర్? వద్ద నిరసనలు తెలిపిన జెన్?-జీ యూత్ అనుకున్నది ఎట్టకేలకు సాధించింది. టెక్నాలజీని, శాంతియుత నిరసన మార్గాలను అస్త్రాలుగా చేసుకుని కొత్త తరహా ఉద్యమాన్ని నడిపింది. విద్యార్థుల తల్లిదండ్రులు, సినీరంగ, క్రీడా ప్రముఖులు, సామాజికవేత్తలు, యువతీ, యువకులు తామున్నామంటూ ముందుకొచ్చారు. శాంతియుతంగా నిరసన తెలిపారు. దేశంలో అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో జరిగిన ఆందోళనల్లో పాల్గొని ఉద్యమానికి నైతిక స్థైర్యాన్నిచ్చారు. ముఖ్యంగా ఐటీకి మారుపేరుగా మారిన హైదరాబాద్ నగరంలో యువత తమదైన శైలిలో పోరాట పటిమని చాటింది.

**ఒక మాస్క్, కాగితం, స్పందించే గుండె**

దేశంలోని అన్ని ప్రాంతాలకు ఢిల్లీ నిరసనల ఉద్దేశం చేరేలా




హైదరాబాద్ యువత సోషల్ మీడియాను ఆలంబనగా చేసుకుంది. సభలు, సమావేశాల్లో ప్రముఖులు, యువత మాట్లాడిన విషయాలను కొంతమంది యువకులు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేస్తూ వచ్చారు. తమ నిరసన గలాన్ని వినిపించేందుకు ఇంటర్నెట్‌ను ఆయుధంగా వాడుకుని పాప్ కల్చర్‌ను జోడించారు. జంతర్‌మంతర్‌లో పోరాడుతున్న యువత కోసం ఇక్కడి నుంచే ఆన్‌లైన్‌లో ఆహారాన్ని, వాటర్ బాటిల్స్, దుప్పట్లను ఈ-కామర్స్ వేదికల్లో ఆన్?లైన్?లో ఆర్డర్లు పెట్టి తమ సంఘీభావాన్ని చాటారు. హైదరాబాద్ ఇందిరాపార్క్ వేదికగా శుక్రవారం నిర్వహించిన ఆందోళనలో యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఒక మాస్క్, ఒక కాగితం స్పందించే గుండెను తీసుకుని సమావేశస్థలికి తరలివచ్చారు. ప్రభుత్వాల్లో ఉండే కేబినెట్?ల కంటే ఉత్తమంగా ఉపయోగపడే క్యాబినెట్‌లు ఫర్నిచర్ దుకాణాల్లో లభిస్తున్నాయి వంటి పదునైన నినాదాలను ప్లకార్డులపై రాసుకొచ్చారు. యువత వేషధారణ, భావవ్యక్తీకరణ పూర్తిగా కొత్తగా అనిపించింది. నాటక ప్రదర్శనలతోపాటు పాటలు పాడుతూ పాలకుల వైఫల్యాలపైన వ్యంగ్యాస్త్రాలను సంధించారు. దేశానికి విపత్కర పరిస్థితులు ఎదురైనప్పుడు వాటిని దాటించే వారధిగా నిలుస్తామంటూ భరోసానిచ్చారు.

# కొమురవెల్లిలో కొత్త రైల్వే స్టేషన్ ప్రారంభం

**నెరవేరిన లక్షలాది మంది భక్తుల చిరకాల స్వప్నం**

**కొమురవెల్లిలో నూతన రైల్వే స్టేషన్‌ను ప్రారంభించిన కేంద్రమంత్రులు**

**మల్లన్న దర్శనానికి భక్తుల ప్రయాణ ఇబ్బందులను తొలగించడమే లక్ష్యం**

**కొత్త రైళ్లకు ఎక్కడెక్కడ నిలుపుదల ఉందంటే**

సిద్దిపేట జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లిలో కొత్త రైల్వే స్టేషన్‌ను కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రారంభించారు. కొమురవెల్లి పుణ్యక్షేత్రంలో రైల్వే స్టేషన్ ప్రారంభం ఒక చరిత్రాత్మక ఘట్టమని కిషన్?రెడ్డి కొనియాడారు. హైదరాబాద్ ఇతర ప్రాంతాల నుంచి మల్లన్న స్వామిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు ఈ స్టేషన్ ప్రయాణాన్ని సౌకర్యవంతంగా మారుస్తుందన్నారు. లక్షలాది మంది భక్తుల చిరకాల స్వప్నం కొమురవెల్లికి రైల్వే స్టేషన్ రావడమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి మల్లన్న భక్తుల ప్రయాణ ఇబ్బందులను తొలగించేందుకు ఈ కొత్త రైల్వే స్టేషన్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు. చిన్నప్పుడు ఆలయానికి వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడ్డానని తెలిపారు. ఎన్నికల సమయాల్లోనే రాజకీయాలని అనంతరం దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే బీజేపీ లక్ష్యమని చెప్పారు. రాబోయే రోజుల్లో రైల్వేతో పాటు, రహదారుల నిర్మాణాన్ని మరింత ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ దత్తాత్రేయ, ఎంపీలు రఘునందన్ రావు, చమల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజి రెడ్డి పాల్గొన్నారు.




**రైలు సౌకర్యంతో భక్తులకు ఊరట**

ప్రస్తుతం మల్లన్న స్వామి భక్తులు బస్సులు ఇతర వాహనాల ద్వారానే కొమురవెల్లికి చేరుకుంటున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు ఇక్కడికి వస్తుంటారు. రాజీవ్ హైవే నుంచి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొమురవెల్లికి చేరుకోవడానికి తిరిగి వెళ్లడానికి బస్సులో ప్రయాణించేవారు. తరచుగా ప్రధాన రహదారిపై గంటల తరబడి వేచి ఉండాల్సి వచ్చేది. హైదరాబాద్ నుంచి సుమారు 110 కిలోమీటర్లు లేదా కరీంనగర్ నుంచి 90 కిలోమీటర్ల రోడ్డు ప్రయాణంలో ప్రయాణికులు తరచుగా రెండు లేదా మూడు వేర్వేరు వాహనాలను మారాల్సి వచ్చేది. ఇప్పుడు చెర్యాల, మద్దూరు, ధూల్మిట్ట మండలాల ప్రజలకు కూడా రైలు సౌకర్యం అందుబాటులోకి రానుంది. ఈ ప్రాంతంలో ప్రతిరోజూ విద్యార్థులు చిన్న తరహా వ్యాపారులతో సహా సుమారు 100 నుంచి 200 మంది ప్రయాణిస్తుంటారు. హైదరాబాద్ నుంచి ఆర్టీసీ బస్సులు లేదా ప్రైవేట్ వాహనాల్లో వచ్చే వారికి తలసరి సుమారు రూ.100 నుంచి రూ.200 వరకు ఖర్చవుతుండగా, కరీంనగర్ నుంచి వచ్చేవారు రూ.100 నుంచి రూ.150 వరకు ఖర్చు చేస్తున్నారు. రైలు ప్రయాణం వల్ల ఈ ఖర్చులు సగానికి తగ్గుతాయని చాలా మంది సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

సికింద్రాబాద్ టూ సిద్దిపేట మధ్య నడిచే నాలుగు డెమో రైళ్లకు ఈ స్టేషన్‌లో హాల్ట్ సౌకర్యం కల్పించారు.

సిద్దిపేట టూ కొమురవెల్లికి, రైలు 77654 ప్రతిరోజూ (బుధవారాలు మినహా) మధ్యాహ్నం 2:38 గంటలకు, రైలు 77656 ప్రతిరోజు (గురువారాలు మినహా) ఉదయం 6:45 గంటలకు ఇక్కడికి చేరుకుంటాయి.

సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు వెళ్లే రైళ్ల విషయాని కొస్తే డెమో రైలు 77653 ప్రతిరోజు (బుధవారాలు తప్ప) మధ్యాహ్నం 12:44 గంటలకు కొమురవెల్లికి చేరుకుంటుంది. అలాగే రైలు 77655 ప్రతిరోజు రాత్రి 8:04 గంటలకు చేరుకుంటుంది.

తెలంగాణకు మరో ఐదు వందేభారత్ రైళ్లు : తెలంగాణలో రైల్వే మౌలిక వసతుల విస్తరణకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో ఒకేసారి 42 రైల్వే స్టేషన్లను ఆధునికీకరిస్తున్నామని, ఒకేసారి ఇంత పెద్ద ఎత్తున రైల్వే స్టేషన్ల అభివృద్ధి దేశ చరిత్రలోనే తొలిసారిగా జరుగుతోందన్నారు. రాష్ట్రంలో రైల్వే కనెక్టివిటీని మరింత బలోపేతం చేసేందుకు రూ.5 లక్షల కోట్లతో మూడు బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులు గేమ్‌చేంజర్‌గా మారనున్నాయని వెల్లడించారు. అదే విధంగా తెలంగాణకు మరో ఐదు వందే భారత్ రైళ్లు, ఆరు అమృత్ భారత్ రైళ్లు రానున్నాయని చెప్పారు. వరంగల్‌లో అత్యాధునిక రైల్వే కోచ్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నామని, హైదరాబాద్ నుంచి యాదాద్రి వరకు ఎంఎంటీఎస్ రైలు సేవలను పొడిగించే పనులు కూడా చేపడుతున్నామని తెలిపారు.

## ఉత్తర తెలంగాణ అభివృద్ధికి గేమ్‌చేంజర్

-మొదటిపేజీ తరువాయి

400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్‌ఓ, కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు.

**అనుబంధ పనులకూ నిధులు**

భూసేకరణతో పాటు ఇప్పటికే ఉన్న రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా ఈ పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు.

**అనేక రంగాలకు విశేష ఊతం**

ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్ రాష్ట్రానికి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాజెక్టు అని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు విశేష ఊతం లభిస్తుందన్నారు. దీనితో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని తెలిపారు.

**డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాతో నిరంతర సమన్వయం ఫలితంగానే ఈ ప్రాజెక్టు వేగంగా ముందుకు సాగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ వ్యయంతో పాటు అన్ని అడ్డంకుల తొలగింపు ఖర్చును కూడా భరిస్తోందని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించామన్నారు.

## ఫారాలు తిరిగిస్తేనే ఓటు



-మొదటిపేజీ తరువాయి

ఫారాలను తిరిగి సమర్పించకపోవడంతో గందరగోళం నెలకొంది. ఇలాంటి వారి కారణంగా నమోదుశాతం పడిపోయే అవకాశం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఒక్కో ఇంటికి మూడుసార్లు వెళ్తూ**

సర్ ఎన్యూమరేషన్ పత్రం తిరిగివ్వనివారు, ఇప్పటి వరకు తీసుకోని ఓటర్లు ఉన్నట్లయితే ఒక్కో ఇంటికి మూడు సార్లు వెళ్లాలని ఈసీ (ఎన్నికల సంఘం) అధికారులకు నిర్దేశించింది. ఈ మేరకు ఓటర్ల నుంచి ఫారాలు తీసుకోవడం, నింపిన పత్రాల డిజిటలైజేషన్? ప్రక్రియ పూర్తి చేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు. దీనివల్ల బీఎల్?వోలు ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వని వారి ఇంటి వద్దకు వెళ్లి మాట్లాడుతున్నారు. విలీన గ్రామాల్లో డప్పు ద్వారా చాటింపు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్?లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాటవేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుంటున్నట్లుగా సమాచారం.

**నగరమా, గ్రామమా**

నగరంలో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా ఇక్కడ కొనసాగించాలా అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములున్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్‌వోలకు (బూత్ లెవల్ అధికారులు) అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని పేర్కొంటున్నారు. బూత్ లెవల్ అధికారులు(బీఎల్‌వో) ఇచ్చిన ఎన్యుమరేషన్ ఫారాల్లో వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలమ్‌లో పేరు, ప్రస్తుత అడ్రస్‌ను రాసి ఇవ్వాలని అధికారులు కోరుతున్నారు. తర్వాత ఏదైనా ఐడీ కార్డుతో నోటీసుకు బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుందని సూచిస్తున్నారు. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు కచ్చితంగా రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఓటరు నమోదు పత్రాలు నింపేందుకు జీహెచ్?ఎంసీ కేంద్ర కార్యాలయంతో పాటు సర్కిల్ ఆఫీసుల్లో హెల్ప్?లైన్ సెంటర్లు విస్తృతంగా పనిచేస్తున్నాయి.

## నత్తనడకన రేషన్ కార్డుల ఈ-కేవైసీ

-మొదటిపేజీ తరువాయి



చిన్నారులు, 8 సంవత్సరాల పిల్లలకు కూడా కేవైసీ చేయించాల్సిన అవసరం లేదు. అయితే ఈ పిల్లల్లో వేలిముద్రలు, ఐరిస్ వస్తే డీలర్ వద్ద నమోదు చేయిస్తే సరిపోతుంది. ఎనిమిదేళ్ల కంటే ఎక్కువ వయసున్న పిల్లలు మాత్రం తప్పకుండా ఈ-కేవైసీ పూర్తి చేయాలని అధికారులు చెబుతున్నారు. ఒకవేళ చేసుకోకపోతే బియ్యం కోటా తగ్గడం లేదా ఏవైనా ఆంక్షలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.

**బయోమెట్రిక్ అప్‌డేట్ చేయాలి**

ఇప్పటివరకు ఉన్న లబ్ధిదారుల్లో కొంతమందికి వేలిముద్రలు రావటం లేదు. ఇలాంటి వారు బయోమెట్రిక్ వివరాలను తప్పకుండా అప్‌డేట్ చేసుకోవాలన్నారు. దగ్గర్లోని ఆధార్? కేంద్రానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. దీంతో రెండు రోజుల్లో బయోమెట్రిక్? పూర్తవుతోంది. అయితే కొందరికి వేలి ముద్రలు అసలే ఉండవు. అలాంటివారు ఐరిస్? ద్వారా నమోదు చేసుకోవచ్చని సూచించారు. ఉన్నత విద్య కోసం కొంతమంది ఇతర ప్రాంతాల్లో నివాసం ఉంటారు. అలాంటి లబ్దిదారులు స్థానికంగా ఉన్న రేషన్ దుకాణాల్లో ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుందని అధికారులు సూచిస్తున్నారు. వన్ నేషన్- వన్ రేషన్ ప్రక్రియ ద్వారా ఈ ప్రక్రియను సులభంగా పూర్తిచేయవచ్చు. కొన్ని జిల్లాల్లో కేవలం ఈ-కేవైసీ కోసమే రేషన్? దుకాణాలు తెరుచుకుంటున్నాయి. చివరి తేదీ వరకు వేచి చూడొద్దని, సర్వర్? బిజీ వచ్చే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు.

**చనిపోయిన వారు ఉన్నారా**

కొన్ని జిల్లాల్లో ఈ-కేవైసీ ప్రక్రియలో పెరుగుదల లేకపోవడంతో, మరణించిన వారు ఉన్నాయోమో అనే అనుమానం వ్యక్తమవుతోంది. వారందరి పేర్లు తొలగించనున్నారు.



# ఎప్పటికైనా రాజమౌళి, సుకుమార్ దర్శకత్వంలో నటిస్తే చాలు

మాస్‌రాజా రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ చిత్రంతో తెలుగు సినీ పరిశ్రమలోకి హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టింది. మొదటి సినిమా ఫ్లాప్ అయినా తన నటనతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా భాగ్యశ్రీ, అఖిల్‌తో కలిసి నటించిన లెనిన్ సినిమా ఆమె కెరీర్‌కు మలుపు తిప్పింది. తాజాగా ఈ బ్యూటీ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తన కెరీర్‌పై ప్రత్యేకమైన కలలు ఏమీ పెట్టుకోలేదని స్పష్టం చేసింది. నాకు ఎలాంటి డ్రీమ్ రోల్స్ లేవు.. ఫ్లోలో వెళ్లిపోవడమే. టార్గెట్లు లాంటివి పెట్టుకుంటే టెన్షన్ వస్తుంది. చిన్న చిన్న టైమ్ లైన్స్ పెట్టుకొని ముందుకు సాగితే మనసుకు చాలా హాయిగా ఉంటుందని ఆమె చెప్పింది.తెలుగు ఇండస్ట్రీలోనే సెటిల్ అవ్వాలని నిర్ణయించుకున్న భాగ్యశ్రీ, తన చివరి చిత్రం కూడా తెలుగులోనే చేస్తానని ఇప్పటికే తెలిపింది. అలా ఈ గ్యాప్‌లో రాజమౌళి, సుకుమార్ దర్శకత్వంలో నటిస్తేచాలని ఆమె ఆశాభావం వ్యక్తం చేసింది. ప్రస్తుతం భాగ్యశ్రీ తెలుగు నేర్చుకుంటోంది. అంతేకాదు తెలుగు సంస్కృతికి కూడా అలవాటు పడుతోంది. ఉదయం అల్పాహారం నుంచి డిన్నర్ వరకు అన్నింటిలో తెలుగు వంటకాలను ఇష్టపడుతోంది. బ్రేక్‌ఫాస్ట్‌లో ఇడ్లీ, దోశ, ఊతప్పం, ఉప్మా వంటి వంటకాలు తన ఫేవరెట్ లిస్ట్‌లో ఉన్నాయని వెల్లడించింది.

ఇక తనకు ప్రత్యేకంగా ఏ నగరంలో సెటిల్ అవ్వాలని లేదని, కానీ హిల్ స్టేషన్లు అంటే చాలా ఇష్టమని తెలిపింది. బీచ్‌ల కంటే కొండ ప్రాంతంలో ఉండడమే తనకు హాయిగా అనిపిస్తుందని చెప్పింది. ఇటీవల తన సంపాదనతో తల్లికి మొబైల్ ఫోన్ కొనిచ్చిందని తెలిపింది. తనది మధ్యతరగతి కుటుంబమని.. కానీ తల్లిదండ్రుల కోసం ఎంత ఖర్చు పెట్టినా తప్పులేదని ఆమె భావోద్వేగంగా చెప్పింది.



# ఎన్టీఆర్ డ్రాగన్.. మరో స్టార్ నటుడి ఎంట్రీ..!

జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ కాంబోలో ఓ పవర్‌ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. ఈ మూవీకి డ్రాగన్ అనే టైటిల్ పెట్టనున్నారని ప్రచారం జరుగుతోంది. కేజీఎఫ్ తర్వాత నీల్ తెరకెక్కిస్తోన్న మూవీ కావడంతో టాలీవుడ్ అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే డ్రాగన్‌కు సంబంధించిన ఓ క్రేజీ టాక్ వైరలవుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ నటుడు మనోజ్ భాజ్‌పేయి నటించనున్నారని లేటేస్ట్ బజ్ వినిపిస్తోంది. ఇప్పటికే అతన్ని మేకర్స్ సంప్రదించారని టాక్. ఓ కీలక పాత్ర కోసం మనోజ్‌ను చిత్ర యూనిట్ అడిగినట్లు తెలుస్తోంది. ఓకే అయితే వచ్చే షూటింగ్ షెడ్యూల్‌లోనే మనోజ్ ఎంట్రీ ఇస్తాడని సమాచారం. దీనిపై ఇంకా అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో కాంతార బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా కనిపించనుంది. కాగా.. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌లో భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ మూవీకి నందమూరి కల్యాణ్‌రామ్, నవీన్ యేర్నెని, వై. రవిశంకర్, కొసరాజు హరికృష్ణ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రం వచ్చే ఏడాది థియేటర్లలో సందడి చేయనుంది.


# అగధ ప్రచార జాతర

దర్శక,నిర్మాత ఎంఎస్ రాజు రూపొందించిన డివైన్ మిస్టిక్ థ్రిల్లర్ 'అగధ'. కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్‌రెడ్డి ప్రధానపాత్రధారులు. ఆగస్ట్ 14న సినిమా విడుదల కానున్నది. ఈ సందర్భంగా తెలంగాణలోని చారిత్రక, ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం బల్కంపేట ఎల్లమ్మ–పోచమ్మ దేవాలయంలో అమ్మవార్ల దివ్య ఆశీస్సులతో ఈ చిత్ర ప్రచారానికి శ్రీకారం చుట్టారు. 'కొంతమేర అమ్మవారిపై ఆధారపడ్డ కథ ఇది. అనుకోకుండా బల్కంపేట అమ్మవార్ల ఆశీస్సులతో ప్రచారం మొదలవ్వడం ఆనందంగా ఉంది. భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మించాం. గ్రాండ్‌గా విడుదల చేస్తున్నాం. త్వరలోనే ట్రైలర్ రానుంది' అని ఎంఎస్‌రాజు తెలిపారు. ఈ మధ్యకాలంలో ఇలాంటి సినిమా రాలేదు. ఈ తరహా కథలకు ఇదో ట్రెండ్ సెట్టర్ అవుతుంది. ఎంఎస్‌రాజు నిర్మించిన 'దేవి' సంచలన విజయం సాధించింది. 'అగధ' విషయంలో మళ్లీ ఆ చరిత్ర రిపీట్ కానుంది' అని నిర్మాత కాశీ విశాలాక్షి బలుసు నమ్మకం వెలిబుచ్చారు. కథానాయిక కామాక్షి భాస్కర్ల ప్రత్యేకంగా అలంకరించుకొని భక్తిశ్రద్ధలతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు. చిత్ర సమర్పకులు అజయ్ కేఆర్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎస్వీఎన్‌లతోపాటు నటులు సుబ్బరాజు, హీరో శ్రవణ్‌రెడ్డి కూడా పాల్గొన్నారు.

# పారితోషికంగా 20కోట్లు?

ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలోని టాప్ 5 హీరోయిన్లలో సాయిపల్లవి కచ్చితంగా ఉంటారు. ఇప్పటివరకూ సాయిపల్లవి రిజక్ట్ చేసిన సినిమాలు ఉన్నాయి గానీ, సాయిపల్లవిని రిజక్ట్ చేసిన సినిమాలు లేవు. దటీజ్ సాయిపల్లవి. ఆమెను మెప్పించాలంటే ముందు మంచి కథతో వెళ్లాలనేది దేశవ్యాప్తంగా ఉన్న దర్శకనిర్మాతల మాట. కథకు, పాత్రకూ తొలిప్రాధాన్యతనిచ్చే సాయిపల్లవి.. అసలు పారితోషికం ఎంత తీసుకుంటుంది? అనేది మాత్రం చాలామందికి తెలీదు. కానీ ప్రస్తుతం బీటౌన్ సమాచారం ప్రకారం నితేష్ తివారీ దర్శకత్వంలో ఆమె నటిస్తున్న 'రామాయణ' చిత్రానికి రెండు భాగాలకు గాను రూ.20 కోట్లను ఆమె రెమ్యునరేషన్‌గా అందుకుంటున్నదని తెలిసింది. అంటే సినిమా పదికోట్లన్నమాట. ఈ స్థాయి పారితోషికం అందుకునే తారలు ఇండియాలో అరుదు.






Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223